సాక్షి 24|7
కామారెడ్డి
సోమవారం 21-8-2017


కల్యాణి ప్రాజెక్టు వరదగేట్ల ద్వారా విడుదల అవుతున్న నీరు


సింగితం రిజర్వాయర్ అలుగుపైనుంచి పారుతున్న వరదనీరు

జిల్లాలో శని, ఆదివారాల్లో భారీ వర్షం కురిసింది.
రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. సింగితం పొంగిపొర్లుతోంది. కల్యాణి ప్రాజెక్టు గేట్లు ఎత్తేశారు. పోచారం, నిజాంసాగర్, కౌలాస్‌నాలా ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది.

ఉప్పొంగెలే..

జిల్లాలో భారీ వర్షం

నిజాంసాగర్‌లో అత్యధికంగా 18.2 సెం.మీ. నమోదు ✤ జిల్లాలో సరాసరి వర్షపాతం 9.9 సెం.మీ..
పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు ✤ చెరువులు, కుంటల్లోకి చేరుతున్న నీరు
పొంగుతున్న 'సింగితం' ✤ కల్యాణి గేట్ల ఎత్తివేత ✤ పోచారంలోకి భారీ వరద
నిజాంసాగర్, కౌలాస్‌లలోకి ఇన్‌ఫ్లో ✤ పలుచోట్ల నీటమునిగిన పంటలు


మద్నూర్ సమీపంలో నీట మునిగిన పత్తి పంట

సాక్షి, కామారెడ్డి:

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా ఈ సీజన్‌లో భారీ వర్షపాతం నమోదవుతోంది. ఆదివారం మధ్యాహ్నం వరకు జిల్లాలో సరాసరిన 9.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వర్షాలతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని కల్యాణి ప్రాజెక్టు పూర్తిగా నిండింది. నిజాంసాగర్ మండలంలోని సింగితం రిజర్వాయర్ పొంగి పొర్లుతోంది. జుక్కల్ మండలంలోని కౌలాస్‌నాలా పాజెక్టు, నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులలోకి భారీ వరద వస్తోంది. నిజాంసాగర్‌లోకి 1,899 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది.

మాచారెడ్డి మండలంలో పాల్వంచ వాగు పొంగి ప్రవహిస్తోంది. మద్నూర్ మండలంలో లెండివాగు ఉరకలెత్తుతోంది. జుక్కల్ –మద్నూర్ రహదారిపై వంతెన తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. గాంధారి మండలంలో వాగులు పొంగి పొరలుతున్నాయి. జిల్లావ్యాప్తంగా చెరువులు, కుంటల్లోకి వరద నీరు వస్తోంది. కొన్ని చోట్ల చెరువులు, కుంటలు నిండాయి. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిస్తే అన్ని చెరువులు నిండుతాయని

- మిగతా 2లో..


మద్నూర్ మార్కెట్ : వర్షానికి తడిసి మొలకెత్తిన పెసర్లను చూపిస్తున్న రైతులు

- మరమ్మతులు లేక మొరాయిస్తున్న గేట్లు
- మూడేళ్లుగా గ్రీసింగ్, ఆయిలింగ్ కరువు
- అతికష్టం మీద లేచిన మూడు గేట్లు
- పట్టించుకోని నీటిపారుదలశాఖ అధికారులు


గ్రీసింగ్, ఆయిలింగ్ లేక తుప్పుపట్టిన వరద గేట్ల బాక్స్‌లు, రూప్‌వైర్లు

'కల్యాణి'కి పొంచి ఉన్న ముప్పు

నిజాంసాగర్ (జుక్కల్):

వృథా జలాల మళ్లింపు కోసం నిర్మించిన కల్యాణి ప్రాజెక్టుకు ముప్పు పొంచి ఉంది. ఓవైపు వరద పోటెత్తుతుండగా.. మరోవైపు గేట్లు మొరాయిస్తున్నాయి. రెండు రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలకు కల్యాణి ప్రాజెక్టు శనివారం రాత్రే నిండింది. అయితే గేట్లు మొరాయించడంతో వరద

- మిగతా 2లో..

అమ్మా.. నీ వెంటే నేను..

తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండెపోటుతో కూతురి మృతి

గోలిలింగాలలో విషాదం


తల్లీకూతుళ్ల మృతదేహాలు

- వివరాలు 2లో



పెట్రో ధరలు పైపైకి...

రోజూ పెరుగుతున్న ధర

వారంలో రూ. 5 పెంపు

పెట్రో ఉత్పత్తుల ధరలు కొన్నిరోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో వినియోగదారుడి జేబుకు చిల్లుపడుతోంది. వారంలో పెట్రోల్ ధర రూ. 5 పెరగడం గమనార్హం.

బీర్కూర్(బాన్సువాడ)

- వివరాలు 3లో

దసరా ఉత్సవ కమిటీ గద్దె నిర్మాణానికి భూమిపూజ



గర్గుల్‌లో దసరా గద్దెకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఆదివారం దసరా ఉత్సవ కమిటి గద్దె నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మొగుళ్ల శ్యామల, సాయాగౌడ్, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చింతల రవితేజగౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశా రు. గద్దె నిర్మాణానికి రవితేజగౌడ్ ముందుకు రావడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నవీన్‌రెడ్డి, బాల్‌రాజ్, కొలిమి భీంరెడ్డి, ఎంపీటీసీ బొంబొతుల రేఖకుమార్‌గౌడ్, రమేష్‌గౌడ్, రాజాగౌడ్, రాజేందర్, నరేష్‌రెడ్డి, రాజయ్య, భూంరెడ్డి, లింబాయ్య, స్వా మిగౌడ్, గణేష్, నర్సింలు తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కామారెడ్డి క్రైం : జిల్లాలోని సదాశివనగర్ గ్రామానికి చెందిన బి.రాములు అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున అతనికి సీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షలు మంజూరైనట్లు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీపాటిల్ ఆదివారం తెలిపారు. కామారెడ్డిలో బాధితుడి కుటుంబీకులకు సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అతిమాముల రమేశ్‌గుప్తా, ఎ.రామకృష్ణ, రాములు, నరేశ్, రాజ్‌కుమార్, వెంకట్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి క్రైం : దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ పోలీసులు ఆదివారం కామారెడ్డిలోని ఆయా కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బృందాలుగా విడిపోయి ఆటో మైక్‌సెట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లకు సెంట్రల్ లాక్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైన ఇంటికి తాళం వేసి ఇతర ప్రదేశాలకు వెళ్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. బంగారు. నగదు, ఇళ్లల్లో ఉంచి వెళ్లకూడదని సూచించారు. ఏటీఎంల దగ్గర గుర్తుతెలియని వ్యక్తులను నమ్మరాదన్నారు. ప్రతి ఒక్కరూ సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇద్దరు కానిస్టేబుల్‌లు, ఒక హోంగార్డు చొప్పున పట్టణ పోలీసు సిబ్బంది బృందాలుగా ఆయా కాలనీల్లో పర్యటించి మైక్ ద్వారా ప్రచారం చేశారు.

ఉప్పొంగెలే..

జిల్లాలో ఆదివారం నమోదైన వర్షపాతం

మండలం	వర్షపాతం (సెం.మీ.)	మండలం	వర్షపాతం (సెం.మీ.)
		దోమకొండ	9.8
		పెద్దకొడప్‌గల్	9.5
నిజాంసాగర్	18.2	నాగిరెడ్డిపేట	9.4
గాంధారి	13.3	లింగంపేట	9.3
బిచ్కుంద	12.1	రామారెడ్డి	9.2
పిట్లం	12	సదాశివనగర్	8.6
జుక్కల్	11.9	తాడ్వాయి	8.6
ఎల్లారెడ్డి	11.8	రాజంపేట	8.6
బీర్కూర్	11.1	మాచారెడ్డి	7.8
బాన్సువాడ	10.9	మద్నూర్	6.6
నస్రుల్లాబాద్	10.6	భిక్కనూరు	5.8
కామారెడ్డి	10.4	బీబీపేట	4.9



బీర్కూర్ శివారులో నిండుగా ప్రవహిస్తున్న మంజీర నది

▶మొదటిపేజీ తరువాయి

భావిస్తున్నారు. భారీ వర్షంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నెల రోజులుగా సరైన వర్షాలు లేక అల్లాడుతున్న రైతాంగం ఒక్కసారిగా భారీవర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ కష్టాలు కొంతమేర తీరినట్టేనని భావిస్తున్నారు. మరిన్ని వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండితే రాబోయే రబీ సీజన్‌కు కూడా ఇబ్బందులు ఉండవంటున్నారు.

భారీ వర్షాలతో అతలాకుతలం

జిల్లాలోని కొన్ని ప్రాంతాలు భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. శనివారం కురిసిన వర్షానికి గాంధారి మండలంలోని లొంకతండా వాగులో గల్లంతైన యువకుడి ఆచూకీ ఆదివారం రాత్రి వరకు తెలియలేదు. రెస్క్యూ టీం అతడి కోసం గాలిస్తోంది. జుక్కల్ –మద్నూర్ మార్గంలో బ్రిడ్జి కొట్టుకుపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎల్లారెడ్డి మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు 34 ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయని గిర్దావర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. పిట్లం మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనిలో ఓ ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. అలాగే పలు చోట్ల భారీ వర్షాలతో జనం ఇబ్బందుల పాలయ్యారు. కామారెడ్డి పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

‘కల్యాణి’కి పొంచి ఉన్న ముప్పు

▶మొదటిపేజీ తరువాయి

నీటిని మళ్లించడం కష్టంగా మారింది.

1998–99 సంవత్సరంలో నిర్మించిన ఈ ప్రాజెక్టు నిర్వహణను జిల్లా నీటిపారుదలశాఖ అధికారులు గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రాజెక్టును నిర్మించిన నాటి నుంచి నేటి వరకు వరదగేట్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో తరుచూ మొరాయిస్తున్నాయి. వరద ఉధృతి పోటెత్తిన సమయంలో ఫ్లడ్‌గేట్లను ఆపరేషన్ చేయడం కష్టంగా మారుతోంది. కల్యాణి వాగుపైన ప్రాజెక్టు ఉండడంతో కుండపోత వర్షాలకు వరద ఉధృతి ఎక్కువగా ఉంటుంది. వరద నీటిని ప్రధాన కాలువకు మళ్లించడంతో పాటు మంజీరానదిలోకి వదులుతున్నారు. కళ్యాణి ప్రాజెక్టుకు 7 వరదగేట్లు ఉండగా, 2 ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసే గేట్లు ఉన్నాయి. ప్రాజెక్టుకు ఉన్న వరదగేట్లతో పాటు ప్రధాన కాలువ గేట్లకు ఏటా గ్రీసింగ్, ఆయిలింగ్‌తో పాటు ఇతర మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. కానీ మూడేళ్లుగా ఎలాంటి మరమ్మతులు చేపట్టడం లేదు. మూడేళ్ల నుంచి ప్రాజెక్టు ఫ్లడ్‌గేట్లతో పాటు గేర్‌బాక్సులకు గ్రీసింగ్, ఆయిలింగ్ చేపట్టలేదు. వర్షాకాలం ఆరంభ సమయంలో వరదగేట్లను నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో వరదల సమయంలో ఫ్లడ్‌గేట్లు మొరాయిస్తూ ప్రాజెక్టు అధికారుల చుక్కలు చూపిస్తున్నాయి.

అతికష్టంగా ఫ్లడ్‌గేట్ల ఆపరేషన్

2005 సంవత్సరంలో విస్తారంగా కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతాలనుంచి వరదనీటి ప్రవాహం వచ్చింది. దీంతో కల్యాణి ప్రాజెక్టు నిండింది. అప్పట్లో ఫ్లడ్ గేట్లు మొరాయించడంతో వరద ఉధృతి తాకిడికి ప్రాజెక్టు 7 వ వరదగేటు కొట్టుకుపోయింది. అప్పటి నుంచి ఆ వరదగేటుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయలేదు. దీంతో అది నిరుపయోగంగా ఉంది. 2012 సంవత్సరంలో వచ్చిన వరదల సమయంలో ప్రాజెక్టు 5 వ గేట్ రూప్ వైరు తెగిపోవడంతో గేటు కిందకు జారిపోయింది. 2015 సంవత్సరంలో 3, 4 వరదగేట్లకు సంబంధించిన రూప్ వైర్లు తెగిపోయాయి. రూప్ వైర్లు లేక ఆ గేట్లు పనిచేయడం లేదు. నాలుగు గేట్లు పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో మిగిలిన గేట్ల ద్వారా వరద ఉధృతి నుంచి ప్రాజెక్టును కాపాడడం అధికారులకు కష్టంగా మారింది.

మొరాయిస్తున్న మూడు గేట్లు

కల్యాణి ప్రాజెక్టుకు ఏడు ఫ్లడ్ గేట్లు ఉండగా అందులో 3, 4, 5, 7 వరద గేట్లు మూలనపడ్డాయి. మిగిలిన 1,2, 6 ఫ్లడ్‌గేట్లు సైతం మొరాయిస్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి ప్రాజెక్టులోకి వరదనీరు పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు ఫ్లడ్‌గేట్ల ద్వారా నీటిని దిగువనకు విడుదల చేసేందుకు ప్రాజెక్టు సిబ్బంది పడరాని పాట్లు పడ్డారు. కానీ ఫ్లడ్ గేట్లు తెరుచుకోకపోవడంతో వరదగేట్లపై నుంచి వరద నీరు పొంగిపొర్లింది. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అధికారులు, సిబ్బంది గేట్లను ఎత్తడానికి ప్రయత్నించారు. మూడు గంటల తర్వాత వారి ప్రయత్నం ఫలించి మూడు గేట్లు లేచాయి. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గేట్లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

కిడ్నీ బాధితుడికి మోపాల్ రెడ్డి సంఘం అండ



బాధిత కుటుంబాన్ని కలిసిన సంఘం సభ్యులు

మోపాల్(నిజామాబాద్ రూరల్): కులాస్‌పూర్ కు చెందిన కిడ్నీ బాధితుడు డి.సాయిబాబా వైద్యపరీక్షలు, ఇతర ఖర్చులన్నీ తమ సంఘమే భరిస్తుందని మోపాల్ రెడ్డిసంఘం సభ్యులు తెలిపారు.ఆదివారం బోర్గాం(పి)లోని మొటాటి రెడ్డి కల్యాణ మండపంలో రెడ్డిసంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించి ఈ మేరకు తీర్మా నం చేశారు. సంఘం మండలాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ కిడ్నీ బాధితుడు సాయిబాబాకు ఆరోగ్యశ్రీలో కిడ్నీ మార్పిడి చేస్తారని, కానీ వైద్యపరీక్షలు, ఇతర ఖర్చులన్నీ సంఘం భరిస్తుందన్నారు. రెండ్రోజుల్లో బాధితుడిని హైదరాబాద్‌లో చికిత్స ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రూ.లక్ష జమ చేశామని, ఎవరైనా దాతలు సహకరించాలన్నారు. వివరాలకు 94403-65274 (రమేష్‌రెడ్డి), 94411–00533 (సవీన్ రెడ్డి)లను సంప్రదించాలని కోరారు. అనంతరం డిచ్‌పల్లిలోని సాయిబాబాను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. నవీన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి, పృథ్వీరాజ్, నారాయణరెడ్డి, సంతో ష్‌రెడ్డి, సాయిరెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోనెరెడ్డి సంఘం తరుపున రూ.10వేలు..

డిచ్‌పల్లి: కిడ్నీ బాధితుడు సాయిబాబాకు నగరంలోని గోనె రెడ్డి సంఘం ప్రతినిధులు రూ.10వేలను ఆదివారం అందజేశారు. సంఘం అధ్యక్షుడు ఎలసాని శేఖర్‌రెడ్డి, అంత రెడ్డి విజయపాల్‌రెడ్డి రూ.5వేల చొప్పున అందించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌కు చెందిన మూడో తరగతి విద్యార్థిని సన్నిత సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ కవిత దివాకర్ ఆదివారం తెలిపారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సన్నిత అద్భుత ప్రతిభతో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈనెల 28 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీలు సురేశ్, గంగాదాస్ అభినందించారు.

అమ్మా.. నీ వెంటే నేను..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి):



అమ్మ, అమ్మమ్మ మరణంతో అనాథగా మారిన పవిత్ర

తల్లి మరణాన్ని తట్టుకోలేక కూతురు గుండెపోటుకు గురై మరణించింది. ఈ ఘటన ఆదివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాలలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

గోలిలింగాలకు చెందిన కుర్మ రామవ్వ (45)కు సాయవ్వ, మల్లవ్వ(25) అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారికి వివాహాలయ్యాయి. మల్లవ్వను విఠల్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చుకుంది. మల్లవ్వ, విఠల్‌లకు పవిత్ర అనే కూతురు జన్మించింది. మల్లవ్వను విఠల్ వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో మల్లవ్వ, పవిత్రల పోషణను రామవ్వే చూసుకుంటోంది. రామవ్వ పక్షం రోజుల క్రితం అనారోగ్యానికి గురైంది. ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం వేకువ జామున మరణించింది. తల్లి మరణాన్ని జీర్ణించుకోలేని మల్లవ్వ ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను గ్రామస్తులు మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మరణించింది. గంటల వ్యవధిలోనే తల్లీకూతుళ్లు మృత్యువాతపడడంతో గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. మల్లవ్వ కూతురు పవిత్ర అనాథ అయ్యింది. పవిత్ర ప్రస్తుతం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరోతరగతి చదువుతోంది.

'పెట్రో' ధరలు పైపైకి

సామాన్యుడిపై పెట్రో ధరల భారం పడుతోంది. వారం రోజుల్లో సుమారు రూ.5లకుపైగా పెరిగింది. అయితే ఈ మార్పు కనిపించడంలేదు. రోజువారీ ధరలు అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. ప్రస్తుత వారం రోజుల్లోనే పెట్రోల్‌పై రూ.5.05, డీజిల్‌పై రూ.3.20 వరకు పెరిగాయి. దీంతో సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలను అదుపుచేయక పోతే ఆగ్రహిస్తామని హెచ్చరిస్తున్నారు.

- అమల్లో రోజువారీ రేట్లు
- వారంలోనే లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3..
- సామాన్యులపైనే అధిక భారం
- తగ్గించాలంటున్న వినియోగదారులు

మోర్తాడ్/బీర్కూర్:

పెట్రో ధరల పెరుగుదల కొనసాగుతోంది. ఫలితంగా సామాన్యులపై భారం పడుతోంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో పెరుగుదల, తగ్గుదలపై కేంద్ర ప్రభుత్వం గతంలో పక్షం రోజులకు ఒకసారి నిర్ణయం తీసుకునేది. అయితే జూన్ నుంచి రోజువారీగానే ధర నిర్ణయిస్తున్నారు. రోజు ఉదయం 6గంటలకు పెట్రోల్, డీజిల్ ధరలను పెట్రోలియం కార్పొరేషన్లు నిర్ణయించి డీలర్ల సెల్‌ఫోన్‌లకు ఎస్‌ఎంఎస్ రూపంలో మెస్సెజ్ జారీ చేస్తాయి. ఆ ఎస్‌ఎంఎస్ ఆధారంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఆ రోజు అమలు చేసేందుకు రీడింగ్ మీటర్లను మేనేజర్లు సరి చేస్తారు. అయితే ఇటీవలి వారం రోజుల ధరలను పరిశీలిస్తే పెట్రోల్‌పై ఇప్పటి వరకు ధర రూ.5 వరకు పెరిగింది. వారం రోజుల కింద లీటర్ పెట్రోల్‌కు రూ.70 ఉండగా ఇప్పుడు రూ.75.05 పైసలుగా ధర ఉంది. డీజిల్ ధర కూడా వారం రోజుల్లో రూ.3కుపైగా పెరిగింది. వారం కింద లీటర్ డీజిల్ ధర రూ.59 ఉండగా ఇప్పుడు రూ.62.20ల వరకు పెరిగింది. రోజువారీగా గమనిస్తే ధర పెరగడం తప్ప తగ్గడం లేదు. పెద్ద నోట్ల రద్దు తరువాత పెట్రోలియం ధరలు అదుపులోకి వస్తాయని సామాన్యులపై భారం ఉండదని పలువురు నాయకులు స్పష్టం చేశారు. అయితే వారం ధరలను పరిశీలిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. పెట్రో ధరలు పెరగడంతో సామాన్యులకు భారం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను పెరుగకుండా అదుపు చేయాలని పలువురు కోరుతున్నారు.

రోజూ ధరలు ఇలా తెలుసుకోవచ్చు

కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ, ఆయిల్ కార్పొరేషన్లు, డీలర్లు, వినియోగదారుడు తన సమీప పట్టణంలోని పెట్రో ధరలను ఎస్‌ఎంఎస్, మొబైల్ యాప్, వెబ్‌సైట్స్, హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా తెలుసుకునే వీలు కల్పించారు. ఇండియన్ ఆయిల్ వినియోగదారులు– ఆర్‌ఎస్‌పీ స్పేస్ డీలర్ కోడ్ అని టైప్ చేసి 92249 92249కు ఎస్‌ఎంఎస్ చేయాలి. వెంటనే ఆ రోజు ధర ఎస్‌ఎంఎస్ రూపంలోనే వస్తుంది. భారత్ పెట్రోలియం వినియోగదారులు ఆర్‌ఎస్‌పీ స్పేస్ డీలర్ కోడ్ అని టైప్ చేసి 92231 12222కు, హిందుస్తాన్ పెట్రోలియం వినియోగదారులు హెచ్‌పీ ప్రైస్ స్పేస్ డీలర్ కోడ్ అని టైప్ చేసి 922222 01122కు ఎస్‌ఎంఎస్ పంపించాలి. మొబైల్ యాప్ కోసమైతే ఇండియన్ ఆయిల్ కస్టమర్లు ఫ్యూల్ ఎట్ ఐఓసీ, భారత్ పెట్రోలియం వినియోగదారులు స్మార్ట్ డ్రైవ్ అనే యాప్‌ను, హిందుస్తాన్ పెట్రోలియం వినియోగదారులు మై హెచ్‌పీసీఎల్ అనే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని రోజు వారి పెట్రో ధరలను తెలుసుకోవచ్చు. భారత్ పెట్రోలియం కంపెనీ వారు వినియోగదారుల కోసం 1800224344 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో పెట్టారు.

	వారం క్రితం	ప్రస్తుతం	వ్యత్యాసం
పెట్రోల్	రూ.70	రూ.75.05	రూ.5.05
డీజిల్	రూ.59	రూ.62.20	రూ.3.20

సామాన్యులపై భారం పడుతోంది



పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ద్వారా సామాన్యులపై భారం పడుతోంది. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ప్రజల అవసరాన్ని గుర్తించి ధరలను నియంత్రించాలి.

– సంఘం అనిల్, మోర్తాడ్

ధరలను తగ్గించాలి



పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలి. ధరలను పెంచడం ద్వారా సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ధరలను తగ్గించాలి. ధర తగ్గించకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.

– వెంకటేష్, తిమ్మాపూర్

పాతపద్ధతే బాగుండేది

పాత పద్ధతిలో పెట్రో ధరల విధానం బాగుండేది. ధర పెరిగినా..తగ్గినా పత్రికల్లో వచ్చేది. ఇప్పుడు ఎంత ధర పెరుగుతుందో తెలియడం లేదు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలి. వినియోగదారులు నష్టపోకూడదు.

– సయ్యద్ అమీన్, బీర్కూర్

భీమ్‌గల్ పట్టణంలో అంధకారం

18 గంటలపాటు కరెంట్ బంద్



ట్రాన్స్‌కో ఏఈని నిలదీస్తున్న వీడీసీ సభ్యులు

భీమ్‌గల్: మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో తలెత్తిన సాంకేతిక లోపంతో సుమారు 18 గంటలపాటు అంధకారం నెలకొంది. శనివారం ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి సాంకేతిక లోపం తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచింది. దీంతో ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది పునరుద్ధరణకు తీవ్రంగా శ్రమించారు. భారీ వర్షం కురుస్తున్నా, ప్రతికూల పరిస్థితుల్లోనూ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినా అర్ధ రాత్రి వరకు లోపం దొరకలేదు. రాత్రంతా కరెంటు లేక పట్టణ ప్రజలు అంధకారంలోనే గడిపారు. ఆదివారం ఉదయం కూడా కరెంట్ రాక ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇళ్లలో కనీసం కాలకృత్యాలకు నీళ్ల లేని పరిస్థితి. ఇళ్లలోని ఇన్వర్టర్లు కూడా చార్జింగ్ అయిపోయాయి. దీంతో వీడీసీ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో సభ్యులు నల్లూరి లింబాద్రి, సున్నపు ఓంకార్, మూత లింబాద్రి, అశోక్, సీను, రామాగౌడ్, నవీన్, భాస్కర్ సబ్ స్టేషన్‌కు వెళ్లి ఏఈ శ్రీనివాస్‌ను నిలదీశారు. మరోవైపు విద్యుత్ సిబ్బంది పట్టణంలో పోల్‌టూపోల్ తనిఖీ చేశారు. చివరికి మధ్యాహ్నం ఒంటి గంటకు లోపం వెతికి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సిగ్నల్స్ లేక సెల్‌ఫోన్‌లు కూడా పనిచేయలేదు.

గల్లంతైన యువకుడి కోసం గాలింపు

గాంధారి(ఎల్లారెడ్డి):

మండలంలోని దుర్గం జీపీ పరిధిలో గల లొంకతండాకు చెందిన దేవిసింగ్ శనివారం రాత్రి వాగు దాటుతుండగా గల్లంతైన విషయం విదితమే. ఆదివారం పోలీసులు, రెవెన్యూ అధికారులు హైదరాబాద్ నుంచి రెస్క్యూ టీంలతో గుజ్జుల్ డ్యాంలో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా సాయంత్రం వరకు దేవిసింగ్ ఆచూకీ తెలియలేదు. లొంకతండాను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సందర్శించి దేవిసింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తహసీల్దార్ ఎస్‌వీ లక్ష్మణ్ దగ్గరుండి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే వెంట టీఆర్‌ఎస్ నాయకులు ముకుందరావు, శివాజీరావు, నాయకులు ఉన్నారు.



గాలింపు చర్యలు చేపడుతున్న రెస్క్యూ టీం సభ్యులు

ధర్నాలు, రాస్తారోకోలకు అనుమతి తప్పనిసరి

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్):

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని ధర్నాలు, రాస్తారోకో, రోడ్డు షోలు చేసేముందు పోలీస్‌శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సీపీ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఇతర యూనియన్లు, ప్రజలు కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు ఎక్కడ అసౌకర్యం, ఇబ్బంది కలిగించ కుండా ఉండే నిమిత్తం శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

'డయల్ యువర్ సీపీ'ని సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమిషనర్(సీపీ) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీపీ కార్తికేయ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు ఫోన్ నం.08462–228433కు చేసి తమ సమస్యలను తెలపాలని సీపీ కోరారు. ప్రజలు తాము ఫోన్ చేసే సమయంలో చుట్టు పక్కల నుంచి ఎలాంటి శబ్దం లేకుండా చూసుకోవాలని సూచించారు.

ప్రమాదవశాత్తూ మహిళ మృతి



సింగారి లక్ష్మి మృతదేహం

మాక్లూర్: మండలంలోని అమ్రాద్ గ్రామానికి చెందిన సింగారి లక్ష్మి(60) అనే మహిళ తన పంట పొలంలో ప్రమాదవశాత్తు శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ రాము నాయుడు ఆదివారం తెలిపారు. మృతురాలు పొలంలో కలుపు తీసేందుకు శనివారం వెళ్లింది. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పొలం వద్ద వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి..



బోధన్ టౌన్(బోధన్): పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు సీఐ సురేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి రోడ్డుపై మృత దేహం గమనించిన కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారని, మృతుడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని కాలనీవాసులు తెలిపారన్నారు. మృతుడి వయస్సు 35–40ఏళ్ల మధ్య వయస్సు ఉంటుందన్నారు. మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించామని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ..



నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని ముబారక్‌నగర్ సమీపంలో గుర్తుతెలియని మహిళ ఆర్టీసీ బస్సును ఢీకొని ఈనెల 6న తీవ్రగాయాలపాలైంది. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో ఇందూరు జగదీష్ తెలిపారు. 08462 239133, 9490618040 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. శవం మార్చురీలో భద్ర పరిచినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో అన్నారు.


స్వదేశానికి చేరిన మృతదేహం



రాజేందర్‌గౌడ్(ఫైల్)

నిజామాబాద్ రూరల్: బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగింది. 15 రోజుల క్రితం నగరంలోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన పెద్దవేని రాజేందర్ గౌడ్(58) అనే వ్యక్తి సౌదీలో గుండెపోటుకు గురై మరణించాడు. ఆయన మృతదేహం ఆదివారం రాత్రి సౌదీ నుంచి నగరానికి చేరుకుంది. ఎనిమిదేళ్లుగా సౌదీలోని కంపెనీలో పనిచేస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య పెద్దవేని కళావతి, కుమార్తె దివ్య ఉన్నారు. సొంతిల్లు నిర్మించుకుని, కూతురి పెళ్లి కోసం సౌదీ వెళ్లాడు. ఆదివారం చంద్రశేఖర్ కాలనీలో అంత్యక్రియలు నిర్వహించారు. జయ గౌడ ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షుడు తాటి సుభాష్‌గౌడ్, నామ్‌దేవ్‌వాడ, అమల్‌వాడీ, చంద్రశేఖర్ కాలోని గౌడ సంఘం ప్రతినిధులు టీఆర్‌ఎస్ నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం



షేక్ రవూఫ్

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): పాఠశాలకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైనట్లు ఆదివారం ఆరో టౌన్ ఎస్‌ఐ లక్ష్మయ్య తెలిపారు. నగరంలోని బాబానగర్‌కు చెందిన రవూఫ్ ఆటోనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే ఈనెల 18న రవూఫ్ పాఠశాలకు బయలుదేరాడు. సాయంత్రం ఇంటికి రావాల్సిన కొడుకు రాకపోవటంతో తండ్రి షేక్ ఫారుఖ్ ఆరా తీయగా రవూఫ్ స్కూల్‌కు రాలేదని తెలిసింది. అప్పటి నుంచి తండ్రి పలు ప్రాంతాల్లో, తెలిసిన బంధువుల ఇండ్లలో గాలించినా ఆచూకీ లభ్యంకాలేదు. ఆదివారం ఈమేరకు తండ్రి ఆరోటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు / నిజామాబాద్ వాతావరణం

గరిష్టం 28.2° కనిష్టం 24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

జిల్లా అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు

శాఖ పేరు	అధికారి పేరు		ఫోన్ నెంబర్
జిల్లా రెవెన్యూ కార్యాలయం	రమేష్	(డీఆర్వో)	9491036911
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ	వెంకట్	(డీఎంఅండ్‌హెచ్)	9849902469
జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ	వెంకటేశ్వర్లు	(డీఆర్‌డీఓ)	7095510001
గృహ నిర్మాణ శాఖ	చైతన్య కుమార్	(పీడీ)	7799721162
మహిళా, శిశు సంక్షేమ శాఖ	స్రవంతి	(పీడీ)	9440814550
జాతీయ బాల కార్మిక నిర్మూలన సంస్థ	సుధాకర్	(పీడీ)	8790144111
జిల్లా బాలల సంరక్షణ విభాగం	చైతన్య కుమార్	(డీసీపీఓ)	8332984789
జిల్లా కార్మిక శాఖ	చతుర్వేది	(డీసీఎల్)	9492555343
ఎస్సీ సంక్షేమ శాఖ	మోహన్‌రెడ్డి	(డీఎస్‌డబ్ల్యూఓ)	9849903697
బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖ	విమలాదేవి	(డీబీసీడబ్ల్యూఓ)	9492207072
జిల్లా ట్రెజరీ శాఖ	సదాశివ్	(డీడీ)	7995569780
జిల్లా పౌరసరఫరాల శాఖ	కృష్ణ ప్రసాద్	(డీఎస్ఓ)	8008301506
పౌర సరఫరాల కార్పొరేషన్	హరికృష్ణ	(డీఎం)	7995050768
ఎస్సీ కార్పొరేషన్	రమేష్	(ఈడీ)	7989780801
జిల్లా పరిషత్	గోవింద్	(సీఈఓ)	9849900106
జిల్లా విద్య శాఖ	రాజేష్	(డీఈఓ)	9849909118
జిల్లా పంచాయతీ శాఖ	కృష్ణమూర్తి	(డీపీఓ)	9849900112
ఇరిగేషన్ శాఖ	గంగాధర్	(ఎస్ఈ)	9701375980
ముఖ్య ప్రణాళిక శాఖ	రాములు	(సీపీఓ)	9849901395
పశుసంవర్ధక శాఖ	ఎల్లన్న	(జేడీ)	9989997573
ఉద్యాన శాఖ	సునంద రాణి	(డీడీ)	8374449878
జిల్లా మార్కెటింగ్ శాఖ	రియాజ్		7330733145
మైనింగ్ శాఖ	సత్యనారాయణ	(ఏడీ)	9440817741
జిల్లా మత్స్య శాఖ	మహిపాల్	(ఎఫ్ఏఓ)	9440814759
మిషన్ భగీరథ శాఖ	చక్రవర్తి	(ఎస్ఈ)	9100122211
గ్రామీణా నీటి సరఫరా శాఖ	శ్రీనివాస్ రెడ్డి	(ఎస్ఈ)	9100122209
పంచాయత్ రాజ్ శాఖ	ప్రేమ్ కుమార్	(ఎస్ఈ)	9949992188
జిల్లా వ్యవసాయ శాఖ	వాజీద్ హుస్సేన్	(డీఏఓ)	7288894567
విద్యుత్ శాఖ	ప్రభాకర్	(ఎస్ఈ)	9440811579
ఆర్‌టీసీ	కె.ఎస్. ఖాన్	(ఆర్ఎం)	9959226011
జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం	రమేష్	(రిజిస్ట్రార్)	9908195526
జిల్లా క్రీడల శాఖ	ముత్తెన్న	(డీఎస్‌డీఓ)	9701177144
ల్యాండ్ అండ్ సర్వే శాఖ	కిషన్‌రావు	(ఏడీ)	9440370094
జిల్లా మలేరియ శాఖ	వెంకట్		9849902469
ఫారెస్టు శాఖ	ప్రసాద్	(డీఎఫ్ఓ)	9440810117
జిల్లా అగ్నిమాపక శాఖ	మధుసూదన్	(డీఎఫ్ఓ)	9949991082
రాజీవ్ విద్యా మిషన్	రాజేష్	(పీఓ)	9849909118
జిల్లా ఇంటర్ విద్య శాఖ	ఒడ్డెన్న	(ఆర్ఐఓ)	9848309005
రోడ్లు,భవనాల శాఖ	మధుసూదన్ రెడ్డి	(ఎస్ఈ)	9440818037
ఎక్సైజ్ శాఖ	గంగారాం	(సూపరింటెండెంట్)	9440902726
జిల్లా పౌర సంబంధాల శాఖ	మూర్తుజా	(డీడీఆర్ఓ)	9490140565
ఈ-డిస్ట్రిక్ మేనేజర్	కార్తీక్		9542416343
మీ- సేవల అధికారి	రమణ్‌రెడ్డి		9848959595
మైనారిటీ సంక్షేమ శాఖ	కిషన్	(ఈడీ)	8331043661
యువజన సంక్షేమ శాఖ	ముత్తెన్న		9701177144
సైనిక సంక్షేమ శాఖ	శ్రీనివాస్		9133355851
నెహ్రూ యువ కేంద్రం	రాంచందర్‌రావు		9440743710
జిల్లా పరిశ్రమల శాఖ	శాంతి కుమార్	(జీఎం)	9133105666

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు 08752–255503
ఈవో కార్యాలయం 255550
కార్యనిర్వహణాధికారి 255903
రైల్వేస్టేషన్ 255504
పోలీస్ స్టేషన్ 255120
వైశ్యసత్రం 255521
బ్రాహ్మణ సత్రం 255522



భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు





కామారెడ్డి క్రైం: భిక్కనూరు గ్రామంలోని అంగడీ బజార్‌లో గ్రామ పంచాయతీ మూత్రశాలలు, మరుగుదొడ్లు గత ఐదేళ్లుగా నిరుపయోగంగా మారాయి. ప్రతి ఆదివారం ఇక్కడ మార్కెట్ జరుగుతుంది. మరుగుదొడ్లను బాగు చేయించాలని సంతకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



పట్టణంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



భిక్కనూరులో..



మాచారెడ్డిలో..

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ఆదివారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, నాయకులు కారంగుల అశోక్‌రెడ్డి, నిమ్మ దామోదర్‌రెడ్డి, భట్టు మోహన్, గోనె శ్రీనివాస్, భీంరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, వైద్య కిషన్‌రావు, చింతల శ్రీనివాస్, నిమ్మ బాల్‌రాజ్, బాబా, పిల్లి మల్లేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన హయాంలోనే సాంకేతిక విప్లవం

భిక్కనూరు: దేశంలో రాజీవ్‌గాంధీ హయాంలోనే సాంకేతిక విప్లవం వచ్చిందని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం భిక్కనూరు మండల కేంద్రంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయంతిలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ నర్సింహారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్లరాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీపీ బల్యాల రేఖసుదర్శన్, విండో చైర్మన్ మద్దూరి నర్సింలు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు లింబాద్రి, కుంట చిన్నమల్లారెడ్డి, కుంట లింగారెడ్డి మాజీ ఉపసర్పంచ్ దయాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఉదయ్‌శర్మ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సిద్ధాగౌడ్, కాంగ్రెస్ నాయకులు కల్లూరి వెంకటి, సుదర్శన్, దుర్గయ్య, దశరత్, లక్ష్మణ్, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు మాచారెడ్డి చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పంపరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు అస్లాం, మాచారెడ్డి ఉపసర్పంచ్ అలీఖాన్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసచారి, వెంకటిగౌడ్, ఈరం లింగం ఉన్నారు.

దోమకొండలో..

దోమకొండ: రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు శ్రీనివాస్, సాయబుగారి రాజు, సీతారం మధు, అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, టేలర్ రాజు, షమ్మి పాల్గొన్నారు.



దోమకొండలో..

న్యూస్ బాక్స్

మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ



మట్టిగణపతులను అందజేస్తున్న జెడ్పీటీసీ

భిక్కనూరు: మట్టి వినాయకులతో పర్యావరణం పరిరక్షించబడుతుందని భిక్కనూరు జెడ్పీటీసీ సభ్యుడు నందరమేశ్ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డిలో మందలింగం ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సర్పంచ్ భూమయ్య, ఎంపీటీసీ సభ్యులు మంజుల సాయాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు మంద దేవయ్య, సతీష్‌రెడ్డి, రాజాగౌడ్ పాల్గొన్నారు.

శివరాంమందిర్‌లో అన్నదానం



అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దోమకొండ: మండల కేంద్రంలోని శివరాంమందిర్ ఆలయంలో ఆదివారం శ్రావణ మాస ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఈవో ప్రభు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుంచాల శేఖర్, గ్రామ సర్పంచ్ దీకొండ శారద, ఉపసర్పంచ్ కిషన్‌రెడ్డి, వార్డుసభ్యులు బొమ్మెర శ్రీను, కడారి రమేశ్, సందెల అబ్బయ్య, రాంరెడ్డి, కొండ రాములు, ఆలయకమిటీ ప్రతినిధులు దుర్గారెడ్డి, రాజు, రాజేందర్, మాజీ సర్పంచ్ రాంచంద్రం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సామూహిక సెలవుకు టీపీఆర్‌టీయూ మద్దతు



మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయులు

కామారెడ్డి అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దుకు డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన టీఎస్ సీపీఎస్ ఈఫ్ సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ తెలంగాణ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు ఎ.మనోహర్‌రావు అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం పీఆర్‌టీయూటి సమావేశం జరిగింది. సీపీఎస్ రద్దుకు తమ సంఘం సభ్యులు కూడా సామూహిక సెలవు పెడతారన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూటీ రాష్ట్ర, జిల్లా నాయకులు సాయాగౌడ్, నర్సింగ్‌రావు, లక్ష్మీరాజం, రాజేందర్, ఆనంద్, ఏసురత్నం, కమలాకర్, శ్రీధర్, ఆనంద్‌రావు, రమణ, లెనిన్, ప్రభాకర్, అశోక్, చంద్రశేఖర్, ఎల్లారెడ్డి, భానురెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



దోమకొండ: బీబీపేట మండలంలోని ఉప్పర్‌పల్లిలో ఆదివారం బీజేపీలో పలువురు యువకులు చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు దుంప నర్సింలు తెలిపారు. పీఎం మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు వారు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రంజిత్‌గౌడ్, రమణ, ప్రసాద్, వమ్మీలాల్, రాజేందర్, మల్లేశం, నరేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో భారీవర్షం

దోమకొండ: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం కుండపోతగా వర్షం కురిసింది. దోమకొండ నుంచి ముత్యంపేట వెళ్లే దారిలో ఉన్న లోట్టివాగు రోడ్డుపై నుంచి పారింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పెంకుటిళ్లు దెబ్బతిన్నాయి. బీబీపేట, తుజాల్‌పూర్, మల్కాపూర్, ఇస్సానగర్, జనగామ, సంఘమేశ్వర్, ముత్యంపేటలో వర్షం కురిసింది.

లోకల్ వాయిస్

సేవలను గుర్తించాలి



కామారెడ్డి క్రైం: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి సేవలను గుర్తించాలి. 2000 నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. అడ్మిషన్ల ప్రక్రియ నుంచి పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం ప్రక్రియ వరకు అన్నింట్లో పాల్గొంటున్న ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో మాత్రం వారిని పరిగణలోకి తీసుకోవడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక చేయబడిన కాంట్రాక్ట్ అధ్యాపకులను ఉత్తమ సేవల ఎంపిక ప్రక్రియలో పరిగణలోకి తీసుకునే విధంగా విద్యాశాఖ అవకాశం కల్పించాలి.

– వైద్యశేషారావు,
కాంట్రాక్ట్ లెక్చరర్, కామారెడ్డి.

మహారాష్ట్రలో జీవ వైవిధ్య కమిటీ సభ్యులు

మాచారెడ్డి: తెలంగాణ జీవ వైవిధ్య కమిటీ మాచారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 20 మంది మహారాష్ట్రలోని గడ్చిరోలి, బల్లార్షా ప్రాంతాల్లోని అటవీ ప్రాంతాన్ని ఆదివా రం పరిశీలించారు. ఈ సందర్భంగా జీవవైవిధ్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ రాజేం దర్ మాట్లాడారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి, బల్లార్షా ప్రాంతాల్లో పెంచుతున్న చెట్లను పరిశీలించామని, అక్కడి జీవ వైవిధ్యాన్ని ఆ ప్రాంతాల్లో ఎలా రక్షిస్తారో అనే విషయాలను తెలుసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి వెళ్లిన 20 మందిలో రాష్ట్ర కోఆర్డినేటర్ సాయిలు, మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ అస్లాం తదితరులు ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీ సెమీస్‌కు నిజామాబాద్ జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్(నిజామాబాద్ అర్బన్): ఈనెల 19వ తేదీ నుంచి 21వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా బాలబాలికల జట్లు సెమీస్‌కు చేరాయి. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట్‌లో శివాని టెక్నో స్కూల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి టోర్నీలో జిల్లా బాలబాలికల జట్లు ప్రతిభ కనబరుస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో ఫైనల్లో గెలిచి జిల్లాకు కీర్తి తేవాలని సాఫ్ట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, ఎం. గంగామోహన్ తెలిపారు.

వంతెన పనులకు 'గ్రహణం'


హైలెవల్ వంతెనపై కొనసాగుతున్న పనులు

బోధన్: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల మధ్య ప్రవహిస్తున్న మంజీర నదిపై కొన్ని దశాబ్దాల క్రితం ఆధునాత టెక్నాలజీతో నిర్మించిన హైలెవల్ వంతెనకు మరమ్మతు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ వంతెన పలుచోట్ల బీటలు వారి ప్రమాదకరంగా మారిందని ముందస్తుగా గుర్తించిన మహారాష్ట్ర ప్రాంత నాందేడ్ జిల్లా పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడంతో మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది మేలో పనులు ప్రారంభమైనా ఇంకా పూర్తి కాలేదు. నెలరోజుల క్రితం హైలెవల్ వంతెనపై నుంచి రవాణాను పూర్తిగా నిలిపివేశారు. ఈ వంతెనకు ఎగువ భాగంలో నిజాం కాలంలోని నిర్మించిన రాళ్లతో నిర్మించి లోలెవల్ వంతెన రోడ్డుకు మరమ్మతు చేపట్టి ఈ వంతెన మీదుగా రవాణాకు అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం పాతవంతెన మీదుగా రవాణా సాగుతోంది.

మంజీర నదిపై పాత వంతెన వద్ద వర్షాకాలంలో వరద నీటి ఉద్ధృతితో రెండు రాష్ట్రాల మధ్య రవాణా నిలిచిపోయేది. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి పాత వంతెనకు దిగువ భాగంలో హైలెవల్ వంతెన నిర్మించి 1985-86లో ప్రారంభించారు. అయితే అనతి కాలంలో వంతెనకు బీటలు పడ్డాయి.

మరో రెండు నెలలపాటు పనులు..

హైలెవల్ వంతెన కిందిబాగం నుంచి జాక్‌లు పెట్టి మరమ్మతు పనులు చేపట్టారు. పటిష్టమైన బేరింగ్‌లను అమర్చుతున్నారు. మంజీర నదిలో వరద నీరు రాకతో పనులు ఇంకా జాప్యం జరిగే అవకాశాలున్నాయి. పనులు మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశాలున్నట్లు సిబ్బంది తెలిపారు.

వరద ముప్పు..

మంజీర పాతవంతెన వద్ద వరద నీటి ప్రవాహం పెరుగుతుండటంతో వంతెన పైనుంచి వరద నీరు వెళ్తే రెండు రాష్ట్రాల మధ్య రవాణా నిలిచిపోయే ప్రమాదం ఉంది. పాత వంతెన మీదుగా ఆర్టీసీ బస్సులు, వివిధ సరుకుల లోడ్‌లతో లారీలు, ప్రైవేట్ బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల రాకపోకుల రోజు వందల సంఖ్యలో ఉంటాయి. వరద ఉధ్రుతి పెరిగే అవకాశం ఉన్నందున ఇరు రాష్ట్రాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.

అంబేడ్కర్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం


కామారెడ్డి అర్బన్: మాట్లాడుతున్న కరుణాకర్‌రావు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి)/నిజామాబాద్ నాగారం(నిజామాబాద్ అర్బన్): అంబేడ్కర్ ఓపె న్ యూనివర్సిటీలో 2017-18 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విద్యావిధానం అమలు చేయనున్నట్లు కామారెడ్డి అధ్యాయన కేంద్రం, సమన్వయకర్త బి.కరుణాకర్‌రావు, యూనివర్శిటీ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డా.డి.సమయ్య అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అ ధ్యాయన కేంద్రంలో ఆదివారం కో ఆర్డినేటర్ అకడమిక్ కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో కరుణాకర్‌రావు, నిజామాబాద్ పట్టణంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో అధ్యయన కేంద్రానికి చెందిన అకడమిక్ కౌన్సెలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో సమయ్య మాట్లాడారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సీడీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందని, విద్యార్థులు ఛాయిస్ బేసడ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్) కింద సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరం, బీఏ, బీకాం, బీఎస్సీ పాఠ్యాంశాలను విద్యార్థులు ఎంచుకోవాల్సి ఉంటుందని, గరిష్టంగా విద్యార్థులకు లబ్ధి చేకూర్చేందుకు సెమిస్టర్ విధానాన్ని సీబీసీఎస్ విధానాన్ని యూనివర్సిటీ ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులకు ఉన్న అన్ని ప్రశ్నలకు అవగాహన కల్పించి అడ్మిషన్లు అయ్యేట్లు చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్లపై ఉందన్నారు.

23న జన సైనికుల ఎంపిక

నిజామాబాద్ అర్బన్: ప్రజాసేవ చేయాలనుకునేవారు జనసేన పార్టీతో కలిసి అడుగేయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో.. ఆయన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని కార్యకర్తల ఎంపిక శిబిరం గురించి ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్‌లో శ్రావ్య గార్డెన్‌లో 23వ తేదీన పార్టీ రాష్ట్ర ప్రతినిధుల సమక్షంలో స్పీకర్లు, కంటెంట్ రైటర్స్, అనాలసిస్ట్ విభాగాల్లో పరీక్షలు ఉంటాయని అన్నారు. వివరాలకు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలకు చెందినవారు 77992 21166(బుస్సా సందీప్‌గుప్త), ఆర్మూర్ నియోజకవర్గానికి చెందినవారు 70934 68608(ఆకుల నంద) 70939 89439(అల్లెం శేషు) కామారెడ్డి జిల్లాకు చెందినవారు 73965 05128(వంగాలి నాగరాజు)నంబర్లకు ఫోన్ చేసి సందేహాలు నివత్తి చేసుకోవాలన్నారు.

రెడ్డి వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్‌రెడ్డి

లింగంపేట(ఎల్లారెడ్డి): రెడ్డి వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం లింగంపేట మండల కేంద్రం సమీపంలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి కులస్తులలో కేవలం 10 శాతం మాత్రమే ధనికులు ఉన్నారని, మిగతా 90 శాతం పేదవారే అన్నా రు. పేదవారికి రూ.1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే అన్ని వర్గాల్లోని వ్యవసాయదారులకు 50 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.3000 పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా లింగంపేట మండల కేంద్రంలో రెడ్డి సంఘ భవనానికి ముస్తాపూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి రూ. 2లక్షలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, శుభాష్‌రెడ్డి, ఏలేటి రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేశ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం'


సమావేశంలో మాట్లాడుతున్న రమ

కామారెడ్డి అర్బన్:

ప్రజా తెలంగాణ, సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక టి.మాస్ పనిచేస్తుందని ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. ఆదివారం కామారెడ్డి ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సిద్ధిరాములు అధ్యక్షతన నిర్వహించిన టీ-మాస్ సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన కామారెడ్డి జిల్లా టి.మాస్ సదస్సు నిర్వహించడానికి సమావేశం తీర్మాణించిందన్నారు. రాష్ట్రంలో 93 శాతం జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే కాగా 7 శాతం జనాభా ఉన్న అగ్రకులాల పరిపాలన కొనసాగడం విచారకరమన్నారు. సామాజిక, ప్రజా వర్గ సంఘాలు ఐక్యంగా పోరాటానికి కదిలిరావాలన్నారు. సమావేశంలో నాయకులు రమ, ప్రసాద్, జేఏసీ జిల్లా కన్వీనర్ జగన్నాథం, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సిద్ధిరాములు, బీసీ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్ ఎంబీసీ చైర్మన్ డాక్టర్ రమేశ్‌బాబు, బాంసెఫ్ నాయకుడు బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేశ్వర్, డాక్టర్ లచ్చయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవుళ, డీబీఎఫ్ నాయకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్టు ఆఫీసర్ పరీక్షకు శిక్షణ

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాకు చెందిన బీసీ అభ్యర్థులకు ఫారెస్టు ఆఫీసర్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ విమలాదేవీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే సమయంలో పట్టణ అభ్యర్థులకు రూ.2 లక్షలు, గ్రామీణ అభ్యర్థులు రూ.1లక్షా 50వేలు కుటుంబ సంవత్సర ఆదాయం మించరాదన్నారు. వివరాలకు సుభాష్‌నగర్‌లోని స్టడీ సర్కిల్‌లో లేదా 08462-241055కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులు ఆగమాగం

- లక్షలతో నిర్మించిన రోడ్లు ధ్వంసం
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం
- అస్తవ్యస్తంగా 'మిషన్‌భగీరథ' పైప్‌లైన్ పనులు



తుక్కోజీవాడిలో తక్కువ లోతులో వేస్తున్న పైప్‌లైన్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులు అస్తవ్యస్థంగా చేపడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య ఏర్పడిన సమన్వయ లోపం ప్రజల పాలిటశాపంగా మారుతోంది. పది కాలాల పాటు నాణ్యత ఉండేలా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన ప్రగతి పనులను పర్యవేక్షణ చేపట్టాల్సిన అధికారులు 'మామూలు'గా వ్యవహరిస్తుండడంతో రూ.కోట్ల ప్రజాధనం వృథా అవుతోంది. ఒక వైపు అభివృద్ధి పనులు జరుగుతుండగానే మరో వైపు పగుళ్లు విస్తరిస్తున్న తీరు అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ, పంచాయతీరాజ్ పనులే ఇందుకు నిదర్శనం. భారీ వ్యయంతో చేపడుతున్న మిషన్‌భగీరథ పనులను గుత్తేదారులు నిబంధనలకు పాతరేసి అస్తవ్యస్థంగా చేపడుతున్నారు. గుత్తేదారులు ఆడిందే ఆటగా పనులు కొనసాగుతున్నాయి. కామారెడ్డి జిల్లాలోని 834 ఆవాస ప్రాంతాల్లో రూ.216 కోట్లతో 563 ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టారు. 1,116 కిలోమీటర్ల మేరకు పైప్‌లైన్ నిర్మించి 2,13,694 గృహాలకు నల్లా కనెక్షన్‌లు ఇవ్వడానికి గ్రామాల్లో ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ పైప్‌లైన్‌ల నిర్మాణం పనులు అస్తవ్యస్థంగా జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

సీసీ రోడ్లు మట్టిపాలు

మారుమూల గ్రామాల ఆవాసాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి ఉపాధి హామీ పథకం నిధులు అధికారుల పుణ్యమా అంటూ మట్టిపాలు అవుతున్నాయి. రూ.లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మించిన కొద్ది రోజుల్లోనే ధ్వంసం చేయడంతో అధికారుల నిర్లక్షవైఖరికి నిలువుటద్దంగా మారుతున్నాయి. సీసీ రోడ్లు నాణ్యత ఉండేలా బాధ్యత వహించాల్సి ఉన్న పంచాయతీ రాజ్ అధికారుల పట్టింపు లేని తనం..మిషన్ భగీరథ గుత్తేదారు ఇష్టారాజ్యంగా చేపట్టిన పనులకు సీసీ రోడ్లు మూన్నాళ్ల మురిపెంగా మారాయి. ఈ రోడ్ల గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు.

ఇష్టమొచ్చినట్లు పనులు చేస్తుండ్రు

మిషన్‌భగీరథ కోసం వేస్తున్న పైప్‌లైన్‌ల వల్ల ఉన్న రోడ్లు నాశనం అవుతున్నాయి. పైప్‌లైన్ నిర్మాణం ఏమో గానీ లక్షలతో నిర్మించిన రోడ్లు పనికి రాకుండా పోతున్నాయి. ధ్వంసం అవుతున్న రోడ్ల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు.

– సాకలి రాజయ్య, తిమ్మోజివాడి

పైపైనే పైప్‌లైన్‌లు వేస్తున్నారు

ఇంటింటికి తాగునీరును అందించాలనే ఉద్దేశంతో చేస్తున్న పైప్‌లైన్ నిర్మాణ పనులు కనీసం ఫీట్‌లోతు వరకు కూడా వేయడం లేదు. దీంతో తరుచూ లీకేజీలు అవుతున్నాయి. ఈ పైప్‌లైన్‌ల కోసం సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

– బల్గం రవి, పోసానిపేట్

ఈ చిత్రంలో కనిపిస్తున్న ధ్వంసం అయిన సీసీ రోడ్డు తుక్కోజీవాడి గ్రామంలోనిది. సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టి 10 నెలలు గడువక ముందే పైప్‌లైన్ కోసం ఇలా ధ్వంసం చేశారు. ప్రజలు రహదారుల వెంట నడవలేని పరిస్థితి ఉంది. గ్రామాల్లో ఏ గల్లీలో చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తాయి.



రైతు బాంధవుడు కేసీఆర్

నిజామాబాద్‌అర్బన్: సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని, ఆయనకు అగ్రికల్చరల్ లీడర్‌షిప్ అవార్డు రావడం సంతోషకరమని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, విత్తనాలను సరఫరా చేయడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరణ వంటి కార్యక్రమాలతో రైతుల్లో ఆనందం నింపారన్నారు. కాళేశ్వరం ద్వారా నీటిని తీసుకరావడం కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారి, పార్టీ జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ ముప్ప శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రావు, హన్మండ్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ (నిజామాబాద్ అర్బన్): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, రాజీవ్ మెమోరియల్ యూత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు తాహెర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వినాయక్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బంటురాము ఆధ్వర్యంలో సుభాష్‌నగర్‌లోని బాలసదన్‌లో పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు తాహెర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నాయకులు రత్నాకర్, నగేష్‌రెడ్డి, ముప్పాగంగారెడ్డి, రాజిరెడ్డి, మీసాల సుధాకర్‌రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, నగర అధ్యక్షురాలు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

తెయూకు పూర్వ వైభవం

- నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు తెయూ పరిధిలోకి
- త్వరలో వెలువడనున్న ఉత్తర్వులు
- పెరగనున్న పరిధి, ఆదాయం, విద్యార్థుల సంఖ్య



తెయూ పరిపాలనా భవనం

డిచ్‌పల్లి (నిజామాబాద్ రూరల్): తెలంగాణ యూనివర్సిటీ పూర్వవైభవం సంతరించుకోనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో తెయూ పరిధి మరింత పెరుగనుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకే పరిమితమైన తెయూ అనుబంధ పరిధిలోకి తాజాగా నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను చేర్చేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ మేరకు త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. దీంతో తెయూ పరిధి ఇకపై నాలుగు జిల్లాలకు విస్తరించనుంది.

2006లో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల అనుబంధ కళాశాలలతో ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ యూనివర్సిటీ అతి పెద్ద యూనివర్సిటీగా ఏర్పడింది. అప్పటి వర్సిటీ పాలకవర్గం నిర్లక్ష్య ధోరణి, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ప్రజాప్రతినిధుల ఒత్తిడితో ఆ రెండు జిల్లాలు తెయూ నుంచి కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల పరిధిలోకి వెళ్లాయి. తెయూ నిజామాబాద్ జిల్లాకే పరిమితం కావాల్సి వచ్చింది. 2016లో ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. కామారెడ్డి జిల్లా ఏర్పడటంతో తెయూ పరిధి రెండు జిల్లాలకు విస్తరించింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో తెయూ మెయిన్, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో సౌత్ క్యాంపస్ కొనసాగుతున్నాయి.

త్వరలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు

కొత్తగా ఏర్పడిన నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అనుబంధ గుర్తింపు కోసం కొంతకాలంగా తెయూ ఉన్నతాధికారులు ముమ్మర యత్నాలు సాగిస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో ఆదిలాబాద్ జిల్లా నాలుగు జిల్లాలుగా (నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల్, కొమురం భీమ్ (ఆసిఫాబాద్) ఏర్పడింది. మొదట కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా అనంతరం తెయూ పరిధిలోకి వచ్చింది. అయితే మంచిర్యాల, ఆసిఫాబాద్ ప్రాంతాల యూజీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు తమకు రైలుమార్గం సౌకర్యం ఉండటంతో కాకతీయ యూనివర్సిటీ అనుకూలంగా ఉంటుందని, భావించి అక్కడి ప్రజాప్రతినిధులతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆదిలాబాద్ జిల్లాను కేయూ పరిధిలోకి మార్పించారు. కాగా నిర్మల్, ఆదిలాబాద్ ప్రాంతాల యూజీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మాత్రం తమకు 44వ నెంబరు జాతీయ రహదారి ఉండటంతో తెయూ పరిధిలోనే ఉంటామని తీర్మానాలు చేసినా ప్రభుత్వం కేయూ పరిధిలోకే మార్చింది.

పెరుగనున్న పరిధి

తెయూ పరిధిలో కొత్తగా నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల చేరికతో తెయూ పరిధి మరింత పెరగనుంది. అలాగే నిర్మల్‌లోని పీజీ కళాశాల సెంటర్ తో పాటు 14 యూజీ (డిగ్రీ) కళాశాలలు, ఒక బీఈడీ కళాశాల, ఆదిలాబాద్ జిల్లాలోని 5 పీజీ కళాశాలలు, 53 యూజీ (డిగ్రీ) కళాశాలలతో పాటు ఒక బీఈడీ కళాశాల తెయూ పరిధిలోకి వస్తాయి. దీంతో వర్సిటీ పరిధితో పాటు ఆదాయం పెరుగుతుంది. ముఖ్యంగా యూజీ, పీజీ, ఎడ్యుకేషన్ కళాశాలల అనుబంధ ఫీజులు, విద్యార్థుల ఎగ్జామ్స్ ఫీజులు, జాయినింగ్ ఫీజులతో వర్సిటీకి ఆదాయం వస్తుంది.

కొత్త జిల్లాల ఏర్పాటుతో..

అనంతరం కొత్తజిల్లాల ఏర్పాటుతో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలుగా మారాయి. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు తెయూ పరిధిలో కొనసాగేందుకు అభ్యంతరం లేదు. దీంతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను తెయూ పరిధిలోకి తెచ్చేందుకు వీసీ సాంబయ్య, మాజీ రిజిస్ట్రార్ జయప్రకాశ్‌రావులు ప్రయత్నాలు చేశారు. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను తెయూ పరిధిలోకి చేర్చగలిగితే వర్సిటీకి ప్రయోజనం చేకూరుతుందని వీసీల సమావేశంలో సాంబయ్య చర్చించారు. ప్రస్తుతం ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలోని కమిటీ సైతం తెయూ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను చేర్చాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడంతో మార్గం సుగమమైంది. ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడితే ఈ రెండు జిల్లాల మరో వంద అనుబంధ కళాశాలలు తెయూ పరిధిలోకి వస్తాయి.

నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అనుబంధం కోసం కృషి చేశాం..



నిజామాబాద్ జిల్లాకు పరిమితమైన తెయూ పరిధి కామారెడ్డి జిల్లా ఏర్పాటుతో రెండు జిల్లాలకు పెరిగింది. గతంలో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో అతిపెద్ద వర్సిటీగా ఉన్న తెయూ అనంతర పరిణామాలతో నిజామాబాద్ జిల్లాకే పరిమితమైంది. నేను వీసీగా బాధ్యతలు స్వీకరించగానే నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను తెయూ పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించాను. ఆ రెండు జిల్లాల ప్రజా ప్రతినిధులను ఒప్పించడంతో పాటు వీసీల సమావేశంలో సైతం చర్చించాను. ఈ రెండు జిల్లాలు తెయూ పరిధిలోకి వస్తే సుమారు వంద యూజీ, పీజీ కళాశాలలు పెరుగుతాయి. ఆర్థిక వనరులు పెరుగుతాయి.

– పి.సాంబయ్య, వీసీ



నిజాంసాగర్ : నల్లవాగు మత్తడి అలుగుపై నుంచి పారుతున్న వరదనీరు

గలగల

▪ రెండు రోజులుగా కుండపోతగా వర్షం ▪ జలకళ సం
▪ పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు ▪ చెరువులు
▪ నీట మునిగిన పంట

నిజాంసాగర్ (జుక్కల్) : గడిచిన రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జిల్లావ్యా
కుంటలు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు నిండడంతో అలుగులపై నీరు
ర్, కళ్యాణి, పోచారం ప్రాజెక్టులతో పాటు నల్లవాగు మత్తడి, చెరువులు, కుంట
సాయంత్రం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు జోరువాన కురవడం
సాగునీటి వనరులు కళకళలాడుతుండడంతో ఆయకట్టు రై

పొంగిన నల్లవాగు మత్తడి

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కురిసిన వర్షాలకు జిల్లాలోని నల్లవాగు మత్తడిలోకి వరద నీరు భారీగా వచ్చింది. దీంతో మత్తడి అలుగుపై నుంచి 8 వేల క్యూసెక్కుల మేర నీరు పొంగి ప్రవహిస్తుంది. మత్తడికి వరద ఉధృతి పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

'సింగీతం'కు పోటెత్తిన వరద

ఎగువ ప్రాంతాల్లో జోరుగా కురిసిన భారీ వర్షాలకు సింగీతం రిజర్వాయర్‌లోకి వరదనీరు పోటెత్తింది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 416.5 మీటర్లకు గాను 418 మీటర్ల మేర నీరు చేరడంతో అలుగుపై నుంచి వరదనీరు ప్రవహిస్తోంది. రిజర్వాయర్ మూడు వరదగేట్లను ఎత్తి 560 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువకు మళ్లిస్తున్నారు. రిజర్వాయర్ గేట్లకు, గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన నీటిపారుదల శాఖ అధికారులు నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం రిజర్వాయర్ అలుగుపై నుంచి 1,000 క్యూసెక్కుల నీరు మంజీరలోకి వెళ్తోంది.

కళ్యాణి ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తివేత

ఎల్లారెడ్డి : శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కళ్యాణి ప్రాజెక్టు నిండింది. ప్రాజెక్టులోకి వరద ఉధృతి పెరగడంతో వేకువజామున 3గంటల ప్రాంతంలో నీటిని వదిలేందుకు 3గేట్లు ఎత్తారు. ఎగువ ప్రాంతాల నుంచి 20 వేల క్యూస్కెక్కుల నీరు రావడంతో ప్రాజెక్టు వరదగేట్లు ఎత్తివేసి దిగువన ఉన్న మంజీరలోకి నీటిని మళ్లించారు. ఆదివారం మధ్యాహ్నానికి వరద ఉధృతి తగ్గడంతో ప్రాజెక్టు ఒక గేటు ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మంజీరాలోకి వదులుతున్నారు. మిగితా 500 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి మళ్లిస్తున్నారు. కాగా గేట్లు ఎత్తే సమయంలో మొరాయించడంతో సిబ్బంది ఆందోళన చెందారు. దాదాపు మూడు గంటల తర్వాత గేట్లు తెరుచుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆయిలింగ్, గ్రీసింగ్ లేకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని, మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు.

ఎస్సారెస్పీలోకి స్వల్ప ఇన్‌ఫ్లో

బాల్కొండ : స్థానిక ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో శ్రీరాం సాగర్ ప్రాజెక్టులోకి స్వల్ప ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. 10 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఒక్క రోజు వ్యవధిలో 1.10 అడుగుల నీటి మట్టం పెరిగినట్లు అధికారులు తెలిపారు. కాకతీయ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091(90 టీఎసీలు) అడుగులు కాగా, ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టులో 1055.50(9.65 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో గోదావరిపై మహారాష్ట్ర సర్కార్ నిర్మించిన అముదురా బ్యారేజీ నుంచి 30 వేల క్యూసెక్కుల నీటిని వదిలినట్లు సమాచారం. కానీ, ఎస్సారెస్పీలోకి అంతగా వరద రావడం లేదు. ఆ నీరు బాబ్లీ ప్రాజెక్టును దాటుకొని రావాలి. గతేడాది ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు అధికంగా అముదురా బ్యారేజీ నుంచే వరద వచ్చింది. ఎగువన ఉన్న విష్ణుపురి, గైక్వాడ్ ప్రాజెక్టులు ఖాళీగానే ఉండడం, ఎగువ ప్రాంతంలో వర్షాలు అంతగా లేకపోవడంతో ఎస్సారెస్పీలో ఇప్పట్లో భారీ వరదలు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు.

పెరిగిన కౌలాస్‌నాలా నీటిమట్టం

జుక్కల్ : కౌలాస్‌నాలా ప్రాజెక్ట్‌లో నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ప్రాజెక్ట్ నీటిమట్టం 454 మీటర్లు ఉండగా శనివారం రాత్రి కురిసిన వర్షానికి 458 మీటర్లకు చేరింది. ప్రాజెక్ట్‌లో 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు ప్రాజెక్టు జేఈ తెలిపారు. ప్రాజెక్ట్‌లో మరో 3 మీటర్ల నీరు వచ్చి చేరితే గేట్లు తెరుస్తామని పేర్కొన్నారు.

పోచారంలో..


నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టులో శనివారం రాత్రికి ప్రాజెక్టులో 7అడుగులతో ఉన్న నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 14 అడుగులకు చేరింది. లింగంపేట పెద్దవాగు ద్వారా 4,660 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి పరిశీలించారు.

'సాగర్'లోకి 1,899 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం సాయంత్రం 1.899 క్యూసెక్కుల నీరు వచ్చి చేరినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరు వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1382 అడుగుల నీరు నిల్వ ఉంది.

కౌలాస్ నాలా ప్రాజెక్ట్ నీటి మట్టం →

ఎల్లారెడ్డి : తిమ్మారెడ్డి వద్ద రోడ్డు పై నుంచి పారుతున్న వరద నీరు








బోధన్ : నాగన్‌పల్లి శివారులోని చెరుకు తోటలో నిలిచిన వర్షం నీరు

...తరించుకున్న నీటి వనరులు
..., కుంటల్లోకి చేరుతున్న నీరు
...లు

...ంగా ప్రధాన జలాశయాలతో పాటు చెరువులు, ... ఉధృతంగా పారుతోంది. సింగీతం రిజర్వాయ... ...లు నీటితో కళకళలాడుతున్నాయి. శనివారం ...తో ఎక్కడ చూసినా జలసవ్వడి కనిపించింది. ...తులు హర్షం వ్యక్తం చేశారు.



బోధన్ : నాగన్‌పల్లి శివారులో వర్షం నీటిలో మునిగిన వరి పంట



బాన్సువాడ టౌన్ : మునిగిన వరి పంట





పోచారం ప్రాజెక్ట్‌లో..



ఎస్సారెస్పీలో..



వర్ని : జలాల్‌పూర్‌లో వరద ధాటికి కొట్టుకుపోయిన రోడ్డు



రెంజల్ : త్రివేణి సంగమం వద్ద వరద నీరు



బోధన్ : బోధన్ శివారులో నిండిన చెక్కి చెరువు



మద్నూర్ : ఎద్ద ఎక్లార గేటు వద్ద పొంగి పొర్లుతున్న వాగు



బాన్సువాడ టౌన్ : బోర్లం చెరువు నిండి అలుగుపై పారుతున్న నీరు



బాన్సువాడ టౌన్ : హన్మాజీపేట్ చెరువు అలుగుపై నుంచి పొర్లుతున్న నీరు

అంకాపూర్‌ను సందర్శించిన కరీంనగర్ జిల్లా సొసైటీ సభ్యులు


నీటి తొట్టిని పరిశీలిస్తున్న కరీంనగర్ పీఏసీఎస్ డైరెక్టర్లు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలోని అంకాపూర్‌ను కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి సొసైటీ సభ్యులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంకాపూర్ రైతులు అనుసరిస్తున్న సాగు విధానాలను గురడి రెడ్డి కాపు సంఘం కార్యదర్శి కేకే భాజన్నను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని నీటి నిలువ తొట్టెలు, సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, పాలి హౌస్‌ను వారు పరిశీలించారు. సందర్శించిన వారిలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ అశోక్, శ్రీనివాస్, సైదయ్య, శంకర్, స్వరూప, సిబ్బంది తిరుపతి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పసుపులో నీరు నిల్వకుండా జాగ్రత్తలు

నీటినిల్వతో పంటకు తెగుళ్లు నివారణకు సలహాలు


రెంజర్లలో పసుపు పంటలో నిలిచిన నీరు

బాల్కొండ: అధిక పెట్టుబడి పెట్టి సాగు చేసే పసుపు పంటలో అధికంగా వర్షపు నీరు నిల్వ లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఏరువాక రిటైర్డ్ శాస్త్ర వేత్త కిషన్‌రెడ్డి సూచిస్తున్నారు. గత రెండు రోజులగా మోస్తారు, భారీ వర్షాలు కురుస్తుండటంతో పంట చేనులో బోయాల్లో అధికంగా నీరు నిలుస్తుంది. దీంతో పసుపు పంటకు వైరస్ సోకే ప్రమాదం ఉందంటున్నారు. నిత్యం వర్షం కురువడం వలన భూమిలో తేమ ఆరక అధికమవ్వడంతో పంటకు నీరు పట్టి వేరుకు గాలి సోకక పంట పసుపు పచ్చ రంగులోకి మారి చనిపోతుంది. పంట చేనులో నీరు ఇలాగే ఉంటే పంటకు దుంపకుళ్ల సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రైతులు పసుపు పంటలో కనీసం పది మీటర్లకు ఒకటైన లోతైన బోయాను తవ్వాలి. దీంతో పంట చేనులోని నీరు లోతైన బోయాలో నుంచి వెళ్లిపోతుంది. దీంతో పంటలో తెగుళ్లను అదుపులో ఉంచుకోవచ్చు. నీరు వెళ్లిపోయిన తరువాత లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 5 గ్రాముల నీటిలో కరిగే 19:19:19 కలిపి పిచికారి చేయాలి. ఆలస్యంగా వేసిన మొక్క జొన్న పంటలో కూడ నీరు అధికంగా నిలిస్తే పంటకు నీరు పట్టి మొక్క ఊదరంగు మారి పంట గిడిసబారుతుంది. వర్షం నుంచి తెరపి ఇవ్వగానే 19:19:19 ను పిచికారి చేయాలి.

ముసురు నుంచి పంటలను ఇలా రక్షించుకోవాలి..

గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ ముసురు కురుస్తుండటంతో సాగు చేసిన పంటలకు తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని ఏరువాక రిటైర్డ్ శాస్త్ర వేత్త కిషన్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. ముసురు నుంచి పంటలను ఎలా రక్షించుకోవాలో ఆయన వివరిస్తున్నారు. వాతావరణం ముసురు పట్టినట్లు ఉంటే వరిలో అగ్గితెగులు వచ్చే ప్రమాదం ఉంది. ముందు జాగ్రత్తగా ముసురు తగ్గగానే లీటరు నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ కలిపి నారుమడి బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

మొక్క జొన్న పంటలో నీరు నిల్వతో దాని పెరుగుదల నిలిచి పోతుంది. ముసురు తగ్గగానే ఎకరానికి 1 కేజీ19:19:19 పిచికారి చేయాలి. పెసర, మినుము పంటల్లో కూడ ఎకరానికి 1 కేజీ 19:19:19 పిచికారి చేయాలి.

కంది పంటలో విల్ట్ తెగులు వచ్చే ప్రమాదం ఉంది. దీని నివారణకు ట్రైకోడర్మా విరిడి వేయడం కాని 3 గ్రాముల కార్బండిజంను కలిపి డ్రెంచింగ్ చేయాలి. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో మురుగు నీరు వెళ్లేలలోతుగా కాలువలు చేసుకోవాలి. పత్తి, కంది లాంటి దూరంగా ఉండే చేనుల్లో కలుపు నివారణకు మొక్కలపై పడకుండ లీటరు నీటికి 10 మిల్లీ లీటర్ల రైఫ్లోసెట్ కలిపి పిచికారి చేయాలి. గట్లపై కూడ రైఫ్లోసెట్‌ను పిచికారి చేయడంతో గట్లపై గడ్డి మరియు తెగుళ్లు అదుపులో ఉంటాయి. ఈ ముసురు వలన పురుగుల ఉధృతి తగ్గే అవకాశం మాత్రం ఉంది. ముసురు తగ్గగానే పంటలకు కేజీ 19:19:19 పిచికారి చేయాలి. పంటలో మురుగు నీరు పోవుటకు లోతుగా కాలువలు చేయడం మాత్రం మరవవద్దని తెలిపారు.

నిర్మాణం పూర్తయినా..

నెరవేరని ఆశయం

- దశాబ్దం తర్వాత నిర్మాణం పూర్తయింది
- లక్ష్మి కాలువ ద్వారా 0.5 టీఎంసీల నీటిని సరఫరా చేసే అవకాశం
- ప్రయత్నించని అధికారులు


పూర్తయిన లక్ష్మి లిఫ్ట్

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో 1045 అడుగుల నీటి మట్టం వద్ద నిర్మించిన లక్ష్మి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తయిన ఆశయం నెరవేరడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణ కాలం నుంచి ప్రాజెక్ట్ నీటి మట్టం 1064 అడుగుల కంటే తక్కువగా ఉన్న సమయంలో లక్ష్మి కాలువకు చుక్క నీరు అంద లేదు. ప్రస్తుత సంవత్సరం లక్ష్మి లిఫ్ట్ నిర్మాణం పూర్తి కావడంతో లక్ష్మి కాలువ ద్వార 1064 అడుగుల కంటే తక్కువ నీరు ఉన్న అందించే అవకాశం ఏర్పాడింది. ప్రాజెక్ట్ లో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉందంటు .. ప్రాజెక్ట్ అధికారులు నీటి విడుదల చేపట్టడం లేదు. లక్ష్మి కాలువ ద్వార 0.5 టీఎంసీల నీటిని సరఫరా చేసి చెరువులు నింపుకునే అవకాశం ఉంది. అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. రైతులకు నమ్మక ద్రోహం చేస్తున్నారని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 10 న సీఎం పర్యటన సందర్భంగా రెండు రోజులు లక్ష్మి లిఫ్ట్ ద్వార నీటి సరఫరా చేసి.. బహిరంగ సభ నుంచి సీఎం వెళ్లిన వెంటనే ఉన్నత అధికారుల ఆదేశమని నీటిని సరఫరాను అధికారులు నిలిపివేశారు. జిల్లా రైతులకు ప్రయోజనం చేకూర్చే ఏకైక కాలువ లక్ష్మి కాలువ మాత్రమే. కాకతీయ, సరస్వతీ కాలువ ద్వార 1045 అడుగుల నీటి మట్టం వరకు నీటి సరఫరా జరిగేది. లక్ష్మి కాలువ ఆయకట్టుకు అలా నీరందేది కాదు. దశాబ్దం తరువాత లక్ష్మి లిఫ్ట్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుత సంవత్సరం వర్షభావ పరిస్థితుల వలన చెరువుల్లో నీరు లేదు. లక్ష్మి లిఫ్ట్ ద్వార నీటి విడుదల కొనసాగుతుందని ఆయకట్టు రైతులు ఆశాలు పెట్టుకున్నారు. అధికారులు కనికరించడం లేదు. అదే కాకతీయ కాలువకు రెండు ధపాలుగా 500 క్యూసెక్కుల చొప్పున వారం రోజులు నీటి సరఫరా చేపట్టారు.

లక్ష్మి కాలువ ఆయకట్టు రైతుల ఆగ్రహం

మిషన్ భగీరథ కోసం 6.5 టీఎంసీల నీరు అవసరం ఉంటుంది, ఎగువ నుంచి నీరు రాకుంటే ఎక్కడి నుంచి నీరు తీసుకురావాలని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొనడం ఆశ్చర్యకరంగా ఉందని రైతులుఅంటున్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం చేయుటకు. సమావేశాలు విజయవంతం చేయుట కోసమే ప్రాజెక్ట్‌నీరు ఉందంటు వారుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రాక కోసం లక్ష్మి కాలువ ద్వార నీటి విడుదల చేపట్టారు.. మళ్లీ మిషన్ భగీరథ కోసం నీరంటున్నారని రైతులు వాపోతున్నారు. ఉన్నత అధికారులు స్పందించాలని లక్ష్మి కాలువ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

50 వేల ఎకరాలకు సాగు నీరందుతుంది..

లక్ష్మి కాలువ ద్వార 50 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. లక్ష్మి కాలువ ఆధారంగా నిర్మించిన వేంపల్లి, బోదేపల్లి, నవాబు, చౌటుపల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకాలకు నీరందుతుంది. ప్రధానంగా బాల్కొండ నియోజక వర్గంలోని మెండోరా, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, బాల్కొండ, ముప్కాల్ , వేల్పూర్ మండలాల్లో ఆయకట్టుకు నీరందుతుంది. నియోజక వర్గ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి స్పందించాలని ఆయాకట్టు రైతులు వేడుకుంటున్నారు.

లక్ష్మికాలువకు వెంటనే నీటిని సరఫరా చేయాలి



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి లక్ష్మి కాలువ ద్వార వెంటనే నీటి విడుదల చేపట్టాలి. పంటలకు కాకున్న చెరువులు నింపుకున్న పశువులకు తాగు నీటి అవసరాలు తీరుతాయి.

– శ్రీనివాస్, ఆయకట్టు రైతు

లక్ష్మిలిఫ్ట్ కట్టి ప్రయోజనం ఏంది?



ప్రాజెక్ట్‌లో 1045 అడుగుల నీటి మట్టం వద్ద నిర్మించిన లక్ష్మి లిఫ్ట్ కట్టి ప్రయోజనం ఏందీ. 1064 అడుగుల నీటి మట్టం కంటే తక్కువగా ఉన్నప్పుడే లిఫ్ట్ అవసరం ఉంటుంది. ఇప్పుడు ప్రాజెక్ట్‌లో కూడ అంతే స్థాయి నీరుంది. వెంటనే లిఫ్ట్ ద్వార నీటి సరఫరా చేపట్టాలి.


– రాంరెడ్డి, ఆయకట్టు రైతు

'చౌట్‌పల్లి'కి అందని ఎస్సారెస్పీ నీరు


ఎత్తిపోతల పథకం ప్రధాన పంప్‌హౌస్

మోర్తాడ్: మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించడానికి నిర్మించిన చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకానికి నీరు అందకపోవడంతో చెరువులు వెలవెలబోతున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లక్ష్మి కాలువ నీటిని ఆధారం చేసుకుని చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకంను ఏర్పాటు చేశారు. లక్ష్మి కాలువకు ప్రాజెక్టు నుంచి నీరు అందించడానికి ప్రత్యేకంగా మరో ఎత్తిపోతల పథకంను నిర్మించారు.ఈ పథకం ట్రయల్‌రన్ దశలోనే ఉండటంతో లక్ష్మి కాలువకు నీరు అందించడం లేదు. దీంతో చౌట్‌పల్లి హన్మంతరెడ్డి ఎత్తిపోతల పథకంకు నీరు అందడం లేదు. చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం కింద 8,297 ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఆరు డెలివరి సిస్టమ్‌లు ఉండగా పంప్‌హౌస్‌లు మూడు వరకు ఉన్నాయి. 180 క్యూసెక్కుల పరిమాణంతో నీటిని తరలించడానికి అవకాశం ఉంది. ఈ ఎత్తిపోతల పథకం కింద 17 గ్రామాలు ఉండగా 27 చెరువులను నింపడానికి అవకాశం ఉంది. గడచిన వేసవిలో ఈ ఎత్తిపోతల పథకంను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు జాతికి అంకితం ఇచ్చారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం తక్కువగా ఉండటం వల్ల లక్ష్మి కాలువకు నీరు అందే అవకాశం లేదు. అందువల్లనే లక్ష్మి కాలువకు నీటిని తరలించడానికి ప్రాజెక్టు ఎగువభాగంలో ప్రత్యేకంగా ఎత్తిపోతల పథకంను చేపట్టారు. ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్‌ను ఇటీవల నిర్వహించారు. ట్రయల్‌రన్ సక్సెస్ కావడంతో లక్ష్మి కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. కాని అధికారులు మాత్రం లక్ష్మి కాలువకు నీటిని విడుదల చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఎత్తిపోతల పథకంను వినియోగంలోకి తీసుకవస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

నర్సింగ్‌పై నజరేదీ?



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> **తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.**



> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు
- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.

ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు


నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.

ఇక పక్కా లెక్క!



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు..

ముందంజలో ఉన్నవి

రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు
85,42,213

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.



మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం–రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.



నేనే రాజా నేనే మంత్రి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

లై
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15



పాల్వంచ పొంగింది..

మాచారెడ్డి : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని పాల్వంచ వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో వాగు పరివాహక ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తంగా..

రేపు మెగా రక్తదాన శిబిరం



కామారెడ్డి అర్బన్: సినీనటుడు చిరంజీవి 62వ బర్త్‌డే సందర్భంగా మంగళవారం ఈనెల 22న జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కే.కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం జై చిరంజీవి యువత సమావేశం నిర్వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ 22న నిర్వహించే రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు. రాష్ట్ర నాయకులు కే.నర్సాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు డి.పాండు, డి.శంకర్, ప్రధాన కార్యదర్శి జి.రఘుపతిస్వామి ఉన్నారు.

మంత్రి పర్యటనను సక్సెస్ చేయాలి



భిక్కనూరు: రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈనెల 24న బస్వాపూర్, భిక్కనూరులో పర్యటిస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాజాల అమృతరెడ్డి, జెడ్పీటీసీ నందరమేశ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అందెమహేందర్‌రెడ్డి, భిక్కనూరు సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి నర్సింలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ హాజరవుతున్నారన్నారు.

మట్టి గణపతులను ఉచితంగా ఇస్తాం



దోమకొండ: బీబీపేట మండల కేంద్రంతో జనగామ, యడారం, తుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ చేస్తామని బీబీపేట ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ప్రతినిధులు పెరుమళ్ల, సుతారి రమేష్ తెలిపారు. ఐదేళ్లుగా మట్టిగణపతులను అందజేస్తున్నామని, ఈ ఏడాది చుట్టుపక్కల గ్రామాల్లో పంపిణీ చేస్తామన్నారు.

'సాక్షర' కేంద్రాల్లో ఎన్ఐవోఎస్ పరీక్ష సక్సెస్

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలంలోని 5 గ్రామాల్లో సాక్షరభారత్ వయోజన విద్యా కేంద్రాల్లో ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. జాతీయ సార్వత్రిక పీఠం వారి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. మూడవ తరగతికి సమానమైన ఈ అర్హత పరీక్షలను మండలంలోని అడ్లూర్, క్యాసంపల్లి, చిన్నమల్లారెడ్డి, తిమ్మక్‌పల్లి(కె) పాతరాజంపేట గ్రామాల్లో ఒక్కో కేంద్రంలో 20 మంది చొప్పున వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రాలను ఆయా గ్రామ సర్పంచ్‌లు గట్టగోని రామాగౌడ్, భారతి రాజయ్య, జగ్గజయశ్రీనివాస్, రాములు, షేక్‌హైమద్‌తోపాటు ఎంపీటీసీలు గంగాధర్‌రావు, లక్ష్మీరాజాగౌడ్, మర్కంటి శంకర్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ రవి, కోఆర్డినేటర్లు, కళ, బాల్‌రాజు, భాగ్య పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో జాతీయ సార్వత్రిక పాఠశాల పరీక్షలు(ఎన్ఐవోఎస్) నిర్వహించారు. 98 శాతం మంది నూతన అక్షరాస్యులు పరీక్షలకు హాజరైనట్లు మండల సాక్షరభారత్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. దోమకొండతో పాటు బీబీపేట, మల్కాపూర్, అంబారిపేట, తుజాల్‌పూర్, ముత్యంపేట, యడారం, తదితర గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తనిఖీ చేశారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : మండలంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక పరీక్షల్లో విజయవంతమైనట్లు సాక్షరభారత్ కోఆర్డినేటర్ నర్సింలు తెలిపారు. మొత్తం మండలంలోని భవానీపేట్, లచ్చాపేట్, మాచారెడ్డి, రత్నగిరిపల్లి, వాడి గ్రామాల్లో పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 140 మందికి గాను 128 మంది మహిళలు, 12 మంది పురుషులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.



తిమ్మక్‌పల్లి(కె) పరీక్షకేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ జయశ్రీ

నేడు వ్యాక్సిన్ వేసే ప్రాంతాలివే..

దోమకొండ: మండల కేంద్రంతో పాటు గొట్టిముక్కుల, లింగుపల్లి, చింతమాన్‌పల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఎమ్మార్ వాక్సిన్ వేయనున్నట్లు మండల వైద్యాధికారి ప్రవీన్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా బీబీపేట మండల కేంద్రంతో పాటు యడారం, జనగామ, మందాపూర్ గ్రామాల్లో కూడా సోమవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ ఉంటుందని ఆయన వివరించారు.

భిక్కనూరులోని నాలుగు గ్రామాల్లో..

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు నాలుగు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను సోమవారం వేస్తారని భిక్కనూరు ప్రభుత్వాస్పత్రి ఎంపీహెచ్ఈవో రమేష్ ఆదివారం తెలిపారు. భిక్కనూరు, బస్వాపూర్, జంగంపల్లి, రామేశ్వర్‌పల్లిల్లోని అంగన్‌వాడీల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : తల్లిదండ్రులు 9 నుంచి 15ఏళ్లలోపు ఉన్న చిన్నారుకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని మాచారెడ్డి వైద్యాధికారి రాజుగౌడ్ ఆదివారం ఒక ప్ర కటనలో తెలిపారు. సోమవారం మండలంలోని సోమారంపేట, బంజపల్లి అక్కాపూర్, లచ్చాపేట్ గ్రామాల్లోని ఆయా పాఠశాలల్లో తమ సిబ్బందితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తారని ఆయన వెల్లడించారు.

సిద్ధరామేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన

భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయంలో శ్రావణ మాసం సందర్భంగా లక్ష బిల్వపత్రార్చన ఆదివారం ఘనంగా నిర్వహించారు. మెదక్‌కు చెందిన మంచికట్ల ముత్యయ్య కుటింబీకులు లక్ష బిల్వపత్రాలతో స్వామివారిని అభిషేకించారు. శ్రావణమాసం చివరి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. వేదబ్రాహ్మణులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మ, నవీన్‌శర్మల ఆధ్వర్యంలో భక్తుల చేత స్వామివారికి ప్రత్యేకపూజలు చేయించారు. అన్నదానం చేశారు.



దాతకు సన్మానం

సిద్ధరామేశ్వర ఆలయంలో షెడ్డు నిర్మాణానికి రూ.25,116లను విరాళంగా ఇచ్చిన మెదక్‌కు చెందిన బుర్ల రాములు సువర్ణ దంపతులను భక్త కమిటీ ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, వేదబ్రాహ్మణులు రాజేశ్వరశర్మ, భక్త కమిటీ ప్రతినిధులు చీకోటి నాగభూషణం, సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స.హ. చట్టం జాతీయ సెమినార్‌కు ఎంపిక



సలీం



శ్యాంరావ్

కామారెడ్డి రూరల్: విశ్వయ వక్ కేంద్ర న్యూఢిల్లీ ఆధ్వర్యంలో స.హ. చట్టం 2005 పైన రెండు రోజుల పాటు ఒంగోలు జిల్లాలో జరిగే జాతీయస్థాయి సెమినార్‌కు కామారెడ్డి జిల్లాకు చెందిన స.హ చట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, జిల్లా అధ్యక్షుడు అంకం శ్యాంరావుకు ఆహ్వానం అందిందన్నారు. కేంద్ర సమాచార హక్కు కమిషనర్ శ్రీధర్ వస్తున్నారన్నారు.

వర్షంలోనూ కొనసాగిన రిలేదీక్షలు

దోమకొండ: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలేదీక్షలు ఆదివారం నాటికి 81వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను వర్షంలోను కొనసాగించారు. గ్రామానికి చెందిన కొడూరి సాయినాథ్ గౌడ్, కామిండ్ల రాహుల్, గున్నాల శ్రీనివాస్, అనుమాల శ్రీనివాస్ కూర్చున్నారు. వీరికి జేఏసీ ప్రతినిధులు తిర్మల్‌గౌడ్, నర్సయ్య, రవి, రాజేష్, ఎల్లయ్య, నల్లపు శ్రీనివాస్, ఎల్లయ్య, బొమ్మెర లక్ష్మీనారాయణ, శ్యాంరెడ్డి తదితరులు సంఘీభావం తెలియజేశారు.

ఇంటర్వ్యూ

రాధమ్మ
ఐసీడీఎస్ పీడీ, కామారెడ్డి
అంశం : పౌష్టికాహారం



కామారెడ్డి క్రైం :

- జిల్లాలో ఎన్ని అంగన్‌వాడీలు ఉన్నాయి ?
- జిల్లాలో మొత్తం 1193 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 155 మినీ కేంద్రాలు ఉన్నాయి.
- చిన్నపిల్లల పౌష్టికాహారం కోసం ఎలాంటి పథకాలు అమల్లో ఉన్నాయి?
- చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ఇస్తున్నాం. చాలా రోజులుగా ఈ పథకం అమల్లో ఉంది. బాలమృతంతో పిల్లల ఎదుగుదల బాగుంటుంది.
- బాలామృతాన్ని ఏ వయస్సు పిల్లలకు అందిస్తారు ?
- ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సు ఉన్న పిల్లలందరూ బాలామృతం తీసుకోవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పేర్లు ఇది వరకు నమోదై ఉంటాయి. వారికి ఈ బాలామృతాన్ని ఉచితంగా అందజేస్తున్నాం.
- బాలామృతం తీసుకునే మోతాదు ఎలా ఉండాలి?
- చిన్నపిల్లలకు రోజుకు వంద గ్రాముల చొప్పున నెలలో 25 రోజులు బాలామృతం ఇస్తాం. మోతాదు వంద గ్రాములకు మించి తీసుకుంటే విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది. మోతాదుకు మించి తీసుకోవద్దు.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్విర్నా 2) ఆంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పాలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) కోశరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్విసోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బ్యాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బ్యాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోపిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. ఫాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బొట్యులినం

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate

IBPS RRB Special Reasoning

steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది



చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది.




ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.


దారి కనుక్కోండి



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



'పూర్ణ'ను ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ సత్యనారాయణ



అధికారులతో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన విద్యార్థులు

కామారెడ్డి క్రైం: ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి భారత పతకాన్ని ఎగుర వేసిన మాలావత్‌పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయా గురుకులాలు, పాఠశాలల విద్యార్థుల కోసం ప్రియా 70 ఎంఎం థియేటర్‌లో ఆదివారం పూర్ణ చిత్రాన్ని ప్రదర్శించారు. కలెక్టర్ సత్యనారాయణ, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు విద్యార్థులతో కలిసి సినిమాను వీక్షించారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో ముందుకువెళ్లే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించగలుగుతామన్నారు. సినిమాను వీక్షించిన వారిలో డీటీడీవో గంగాధర్, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి అంజయ్య, థియేటర్ యజమాని డి.అశోక్, డిప్యూటీ తహసీల్దార్ ప్రేంకుమార్, ఆయా వసతి గృహాల అధికారులు, గిరిజన, ఎస్సీ, బీసీ, మైనార్టీ హాస్టళ్ల విద్యార్థులు ఉన్నారు.

అధికార యంత్రాంగం పనితీరు భేష్

- సమష్టి కృషి వల్లే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు
- నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలి
- పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలి
- 'ఆత్మీయ వీడ్కోలు'లో కలెక్టర్ యోగితారాణా



కలెక్టర్ యోగితారాణా, సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

నిజామాబాద్‌నాగారం (నిజామాబాద్ అర్బన్) : జిల్లా అధికార యంత్రాంగం పనితీరు, సమష్టి కృషి వల్లే జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని బదిలీపై వెళ్లిన కలెక్టర్ డాక్టర్ యోగితారాణా అన్నారు. ఉద్యోగ ఐక్యకార్యాచరణ కమిటీ చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన నగరంలోని శ్రీరామగార్డెన్స్‌లో ఆదివారం కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం నిర్వహించారు. యోగితారాణా మాట్లాడుతూ జిల్లా ప్రజలు సున్నిత మనస్కులని, జిల్లాలో పని చేసిన కాలంలో ఎంతో నేర్చుకున్నానన్నారు. పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఉద్యోగులు కృషి చేయాలన్నారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషి వల్లే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని చాలాసార్లు ఆకస్మికంగా తనిఖీ చేశానని, ప్రస్తుతం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందుతున్నాయన్నారు. నేను చేసే ప్రతి కార్యక్రమానికి ప్రిం ట్, ఎలక్ట్రానిక్ మీడియా ఎంతో సహకరించిందని, వారి సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, డీ ఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ ప్రభాకర్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్‌నాయక్, అట వీశాఖాధికారి బీవీఎస్ ప్రసాద్, డీఈవో నాంపల్లి రాజేశ్, ఏసీపీ ఆనంద్‌కుమార్, టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, నాయకులు దయానంద్, అమృత్‌కుమార్, నరేందర్, శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

- భీమేశ్వర, త్రిలింగేశ్వర ఆలయాలకు నిధులిస్తాం
- మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ఆలయం పరిసరాలను పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



త్రిలింగేశ్వరాలయంలో నంది విగ్రహాన్ని పరిశీలిస్తున్న మంత్రి

తాడ్వాయి(ఎల్లారెడ్డి):

రాష్ట్రంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే తాడ్వాయిలోని భీమేశ్వరాలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన ఆదివారం తాడ్వాయి మండలంలోని సంతాయిపేట్ శివారులోని భీమేశ్వరాలయాన్ని సందర్శించారు. సీఎంకు భక్తి చాలా ఎక్కువని, గతేడాది ఆయుత చండీయాగం చేస్తే వర్షాలు పడ్డాయన్నారు. దేవదాయ శాఖలో నిధులకు కొదువ లేదని, 1200ఏళల క్రితం నిర్మించిన ఈ భీమేశ్వరాలయాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తానని హా మీ ఇచ్చారు. గతంలో ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఈ ఆల యం వద్ద పెద్ద చెక్‌డ్యాం కట్టించాడని, గ్రామం నుంచి రెండు కోట్లతో తారురోడ్డు వేయించామన్నారు. భీమేశ్వరాలయం వద్ద వాగుకు బ్రిడ్జ్ ఏర్పాటు చేసి 0.5టీఎంసీల నీరు ఉండేలా చూస్తామన్నారు.

నీటిని తరలిస్తాం..

శ్రీరాంసాగర్, మల్లన్న సాగర్, నిజాంసాగర్‌ల నుంచి నీరును తరలించి 12లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా త్రాగునీరును సరఫరా చేయడం జరగుతుందన్నారు. త్వరలోనే సంబందిత అదికారులను పంపించి సర్వే చేయించి నిధులు మంజూరయ్యేలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంత్రిని గ్రామస్తులు సన్మానించారు. అనంతరం మండలంలోని చిట్యాల గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, కలెక్టర్ సత్యనారాయణ, ఆర్డీవో శ్రీను, ఎంపీపీ బసంత, జెడ్పీటీసీ మద్ది సావిత్రి, తహసీల్దార్ బాసిత్, సర్పంచ్ కరుణ ఏఎంసీ చైర్మన్ శ్యాంరావు, నాయకులు పులుగం సాయిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కిష్టగౌడ్, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, సాగర్,రాజేశ్వర్‌రావు, తెలంగాణ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు జగదీశ్వర్ గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మా హయాంలోనే ఆలయాల అభివృద్ధి..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : సమైఖ్యాంధ్రుల పాలనలో తెలంగాణలోని ఆలయాలకు ఆదరణ కరువైందని, టీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చాకే తెలంగాణ ప్రాంతంలోని యాదాద్రి, వేములవాడ వంటి దేవలయాలకు ప్రాధాన్యత పెరిగిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ శివారులో త్రిలింగేశ్వరాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డితో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని సైతం రూ.450కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాగా తెలంగాణలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50కోట్లతో కామన్ గుడ్ ఫండ్(సిజిఏఫ్) కేటాయించారన్నారు. దీనిలో నుండి శ్రీ త్రిలింగేశ్వరాలయం అభివృద్ధికి రూ.కోటి నుండి రూ.3కోట్ల వరకు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు కేంద్రప్రభుత్వం అవార్డు దక్కడం ప్రశంసనీయమన్నారు.

త్రిలింగేశ్వరాలయ అభివృద్ధి బాధ్యత మంత్రిదే..

త్రిలింగేశ్వరాలయ అభివృద్ధి బాధ్యత దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దేనని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. ఆలయానికి పునరాకృతి రావాలంటే మంత్రి చొరవ అవసరమన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ సోమయ్య, ఆర్డీవో దేవెందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎంపీపీ ఊశమ్మ, జడ్పీటీసీ నారాయణ, గ్రామసర్పంచ్ రాజమణి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి, మాల్తుమ్మెద సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి తదితరులున్నారు.

లక్ష్యంతోనే బంగారు భవిష్యత్తు

కలెక్టర్ సత్యనారాయణ



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

భిక్కనూరు(కామారెడ్డి): ప్రతి విద్యార్థి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఆదివారం భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరుపట్టికలను పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇంతకు ముందు ఇంటి వద్ద ఉన్నప్పుడు ఏ విధంగా ఉన్నారు. పాఠశాలకు వచ్చాక ఏ విధంగా ఉన్నారు. భవిష్యత్తులో ఏం చదువాలనుకుంటున్నారు, ఏం సాధించాలనుకుంటున్నారు, ఏ ఉద్యోగం చేయాలనుకుంటున్నారు, రోజుకు కోపం ఎన్ని పర్యాయాలు వస్తుంది, ఏ విషయంలో ఎక్కువగా ఆగ్రహానికి లోనవుతారు, వంటి ప్రశ్నలను విద్యార్థులకు వేసి వారి నుంచి సమాదానాలను రాబట్టారు.

ప్రతి విద్యార్థి ప్రతిరోజు ధ్యానం, యోగా, ప్రాణాయామం చేస్తే మనస్సు ఆధీనంలో ఉంటుందని మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అబ్దుల్‌కలామ్ జీవిత చరిత్రను ప్రతివిద్యార్థి చదవాలన్నారు. ప్రభుత్వం నిరుపేదల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్యను అందిస్తుందని విద్యార్థులు బాగా చదివి ప్రతిభను చూపాలన్నారు.

కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా ప్రభుత్వం గురుకుల పాఠశాలలను, కళాశాలలను నిర్వహిస్తుందని విద్యార్థులు ఈ పాఠశాలలను, కళాశాలలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానానికి చేరుకోవాలన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అశోక్, అధ్యాపకులు ఆంజనేయశర్మ, భూమేశ్వర్, బస్వయ్య తదితరులు ఉన్నారు.

'ఐక్యతతో ముందుకు సాగాలి'

నిజామాబాద్ అర్బన్: ఐక్యతతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ప్రగతినగర్ మూన్నూరుకాపు సంఘంలో ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి ఎంపీ డి.శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలితలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాస్ మాట్లాడుతూ తన 45ఏళ్ల రాజకీయ జీవితంలో మునూరుకాపులది ప్రధాన పాత్ర అని, తనకు ఎంతో సహాయసహకారాలందించారన్నారు. మీతోనే ఉంటూ సంఘం అభివృద్ధికి పాటుపడతానన్నారు. విద్యార్థులను, క్రీడాకారులను సంఘం తరపున ప్రోత్సహించాలన్నారు. పార్టీలకు అతీతంగా సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. సీఎం కేసీఆర్ వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కేసీఆర్‌ను ఎప్పటికీ మరువలేమని, అన్ని విధాలు ప్రోత్సహిస్తున్నారన్నారు. రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలితను మున్నూరు కాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మాక్లూర్ మండలం కల్లెడి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో డేగ పోశెట్టి, సంఘం నాయకులు ఘనంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ సంజయ్, కార్పొరేటర్ దారం సాయిలు, లావణ్య, సూదం లక్ష్మి ఉన్నారు.



బాన్సువాడ టౌన్: పట్టణంలోని చైతన్య కాలనీలో ఉన్న డ్రెయినేజీలో చెత్తా, చెదారం నిండిపోయింది. నాలుగు నెలలు గడుస్తున్న శుభ్రం చేయడం లేదని కాలనీ వాసులు అంటున్నారు. జీపీ అధికారులు స్పందించి డ్రెయినేజీని శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

ఎడతెరిపిలేని వర్షం

- పొంగుతున్న వాగులు
- రాకపోకలకు అంతరాయం



వరద నీటిలో చేపలు పడుతున్న స్థానికులు



పరవళ్లు తొక్కుతూ నిండుగా ప్రవహిస్తున్న మంజీర



కల్యాణి ఎగువ భాగంలో వరదనీరు

బాన్సువాడ, బాన్సువాడ టౌన్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం బాన్సువాడ ప్రాంతంలోని కుంటలు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద నీరు వచ్చి చేరుతుండడంతో చెరువు కట్టలు ప్రమాదకరంగా మారుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్నా వర్షంతో మండలంలోని కొల్లూర్ వాగు, తాడ్కోల్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బీర్కూర్ మండలం మిర్జాపూర్, వీరాపూర్, నెమ్లి గ్రామాల్లో చెరువులు పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. వర్ని మండలంలోని చింతకుంట వాగు పొంగి పొర్లుతోంది. రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖల అధికారులు పరస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. వరద నీటి కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడుతోంది. పలుచోట్ల పంటపొలాలు నీట మునిగాయి. సోయా పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు.

నిండుకుండలా చెరువులు

బాన్సువాడ ప్రాంతంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు, చెరువులు నిండుకుండాలా మారాయి. దీంతో అన్నదాతలు ఆనందంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. వర్షకాలం ప్రారంభంలో చెరువుల్లో నీరు లేక ఖరీఫ్‌లో వ్యవసాయ బోర్ల వద్ద, చెరువు ల కింద, ఎత్తిపోతల పథకాల కింద వరి నాట్లు వేసారు. పంటలు సాగు చేయని రైతులు రబీలోనైనా పంటలు వేసుకోవచ్చుననే ఆనందంలో ఉన్నారు. మండలంలోని తిర్మలాపూర్, కోనాపూర్, హ న్మాజీపేట్, సంగోజీపేట్, బోర్లం, బాన్సువాడ ఎలయ్య, నాగిరెడ్డి, రాంపూర్, పో చారం, ఇబ్రహీంపేట్, దేశాయిపేట్ చెరువులు నిండుకుండల్లా మారాయి. చెరువు ల అలుగులపై నుంచి నీరు పారుతోంది.

ఆందోళనలో అన్నదాతలు..

పట్టణంలోని పాత బాన్సువాడ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మట్టి వాగులోనే ఉంచడంతో వాగు గడ్డకు వేసిన వరిపంట మునిగిపోయింది. కాంట్రాక్టర్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.వేలకు వేలు పెట్టుబడి పెట్టి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంజీరమ్మ పరవళ్లు..

ఏడాది తర్వాత మంజీరమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి మంజీర నదిలో నీరు వచ్చి చేరుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువ నుంచి కందకుర్తిలోని త్రివేణి సంగమం వరకు గల మంజీరా పరివాహక ప్రాంతంలో ఏడాది కాలంగా నీరు లేక పూర్తిగా బోసిపోయింది. ప్రస్తుతం కౌలాస్‌నాలా, కల్యాణి గేట్లు ఎత్తడం, నల్లవాగు, లెండి, కాకి వాగుల నుంచి నీరు వస్తుండడంతో మంజీర ఉప్పొంగి ప్రవహిస్తోంది. బాన్సువాడ, బిచ్కుంద, పిట్లం, బీర్కూర్, కోటగిరిల్లోని వేలాది ఎకరాల్లో ఎత్తిపోతల ద్వారా రెండు పంటలు వేసేందుకు వీలైంది. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

నిజాంసాగర్: మండలంలో శనివారం సాయంత్రం నుంచి కుండపోతగా కురిసిన వర్షం ప్రజానికాన్ని అతులాకుతలం చేసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రేకులషెడ్లు, పూరిగుడిసెలు, పెంకుటిళ్లు వర్షానికి ఊరవడంతో ప్రజలకు కంటి మీద కునులేదు. తద్వారా పలు కుటుంబాలవారు నానాఅవస్థలు పడ్డారు. మండలంలోని నాగమడుగు వద్ద రహదారిపై వరదనీటితో అచ్చంపేట, మర్పల్లి, లింగంపల్లిలకు రాకపోకలు నిలిచాయి. వరద నీరు తగ్గే వరకు ఆయా గ్రామాల ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి. తున్కిపల్లి వద్ద ఉన్న న్యాలబ్రిడ్జి వరద నీటితో నిండుగా ప్రవహించడంతో పాటు తుర్క చెరువు అలుగు వెళ్లడంతో తున్కిపల్లి, తుర్కపల్లి, బూర్గుల్ మధ్య రాకపోకలు నిలిచాయి. నల్లవాగు, సింగితం రిజర్వాయర్ వాగు, కల్యాణి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంటపొలాలు నీటమునిగాయి. ఇసుక మేటలు కమ్మేశాయి. దీంతో రైతులకు పంట నష్టం వాటిల్లింది.

న్యూస్ బాక్స్

చంద్రమౌళీశ్వరాలయంలో అన్నప్రాశన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నిజాంసాగర్: మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వరాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి రోజు కావడంతోపురోతుడు సంజీవ్‌రావ్ శర్మ ఆధ్వర్యంలో శివుడికి అన్నప్రాశన జరిపారు. మహిళలు ఆలయంలో అభిషేకా లు, అర్చనలు, ఆకు పూజలను వైభవంగా చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలతో మార్మోగింది.

సీఎంకు అవార్డు రావడం హర్షణీయం

బాన్సువాడ టౌన్: సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ నాయకత్వ పురస్కారం లభించడం హర్షణీయమని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ అన్నారు. ఆదివారం మంత్రి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిటీ సీఎంను ఎంపిక చేసిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి, పొలాలకు ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందించేందుకు సీఎం చేస్తున్న అవిశ్రాంత కృషికి పురస్కారం లభించడం ఓ గుర్తింపు అని కొనియాడారు. దేశాంలోనే సీఎం ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ మంత్రిగా కొనసాగడం సంతోషమన్నారు. నాయకులు అంజిరెడ్డి, అలిమోద్దీన్‌బాబా, పాత బాలకృష్ణ, దాసరి శ్రీనివాస్, నార్ల ఉదయ్, అర్బస్ ఉన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా రాజేశ్

బీర్కూర్: బీజేపీయువజన మోర్చా మండల అధ్యక్షుడిగా బానోత్ రాజేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ, అర్షపల్లి సాయిరెడ్డి, చిదుర సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్‌కు నియామకపత్రం అందించి వారు మాట్లాడారు. ప్రధాని మోదీ పేదల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు సందీప్‌కుమార్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రకాష్, రమేస్, ప్రవీన్, రాము పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'లెండి'కి వరద నీరు



గోజేగావ్ వద్ద నిండుగా పారుతున్న లెండి వాగు

మద్నూర్: మండలంలోని గోజేగావ్ శివారులో గల లెండి వాగు వర్షపునీటితో కళకళలాడుతోంది. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండడంతో లెండి వాగు నిండుగా పారుతోంది. సుల్తాన్‌పేట్ చెరువు నిండింది. శనివారం కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలన్ని నీట మునిగాయి. పెసర, మినుము, పత్తి పంటలు వర్షంతో నీట మునిగాయి.

బీర్కూర్‌లో 10.6సెం.మీ వర్షం



దుర్కి-బాన్సువాడ రోడ్డుపై పారుతున్న వరద నీరు

బీర్కూర్: వరుణుడు కరుణించాడు. కుండపోత వర్షాలు కురిపించాడు. అన్నదాతను ఆనందంలో ముంచెత్తాడు. మొన్నటి వరకు బోసిపోయిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పరవళ్లు తొక్కుతున్నాయి. ప్రస్తుత ఖరీఫ్‌తోపాటు రానున్న రబీకి వర్షాలు ధీమానిచ్చాయి. మండలంలో 10.6సెం.మీ వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. పంటలకు సోకిన రోగాలు మటుమాయమైనట్లేనని రైతులు అన్నారు. కుండపోతగా కురస్తున్న వర్షాలకు పలుచోట్ల పాత ఇండ్లు కూలిపోయాయి. రోడ్లన్ని జలమయమయ్యాయి.

పొంగి పొర్లుతున్న వాగులు



పిల్లివాగు నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ

పిట్లం: మండలంలో కురిసిన వర్షానికి వాగులు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు, కుంటల్లో నీరు చేరి కళకళాడుతున్నాయి. ఈసారి వర్షాకాలంలో ఎన్నడు కురవనంత వర్షం కురిసింది. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చెస్తున్నారు. ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం మండలంలోని పిల్లివాగు, నల్లవాగు, కాకివాగులు, చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఎదురైతే వెంటనే 9440795459కు ఫోన్ చేసి తెలపాలన్నారు.

- కాంగ్రెస్ నాయకులు
- ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి
- ఆస్పత్రుల్లో పండ్ల పంపిణీ

రాజీవ్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలి

బీర్కూర్:

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని నేటితరం యువకులు స్ఫూర్తిగా తీసుకుని దేశ అభ్యున్నతికి పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాల్యాద్రిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయంతితోపాటు స్వచ్ఛంద సేవల్లో మాట్లాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌కే దక్కుతుందన్నారు. ఓటుహక్కును 21 నుంచి 18 ఏళ్లకే కల్పించారన్నారు. గ్రామాలకు ఫోన్‌సౌకర్యం, పంచాయితీలకు విశేష అధికారాలు కల్పించి గ్రామస్వరాజ్యం కోసం పాటుపడ్డారన్నారు. దుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్‌యాదవ్, కిషోర్‌యాదవ్, పోగు నారాయణ, అబ్దుల్ అహ్మద్, కిరణ్‌గౌడ్, కొమ్ము ప్రకాష్, నరేందర్, అశోక్‌గౌడ్, గంగాధర్, ఇక్బాల్, జలీల్ పాల్గొన్నారు.

మండలంలో సద్భావన దివస్

బీర్కూర్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సద్భావన దివస్‌ను ఆదివారం బీర్కూర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కామప్ప కూడలిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ బాన్సువాడ సెగ్మెంట్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్ రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అతిపిన్న వయస్సులోనే దేశ ప్రధానిగా సేవలందించిన రాజీవ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పోగు నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంతురాం కాశీరాం, రాచప్ప, సానెపు గంగారాం, బెల్కొని గంగారాం, ఆరీఫ్, నారాం శ్రీనివాస్, జావిద్, పీరయ్య, ఐనాల సాయిలు, సమీ, ఖాజా, నారాం హన్మాండ్లు, రాజు, రమేష్‌సింగ్, అమీన్ పాల్గొన్నారు.





బీర్కూర్ : పూజలు చేస్తున్న మాల్యాద్రిరెడ్డి, నాయకులు, బాన్సువాడటౌన్: పట్టణంలో నివాళులు అరిస్తూ..

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

బాన్సువాడ టౌన్: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ 74వ జయంతిని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేసిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. నేడు సమాజంలో ఐటీ రంగంలో దేశం దూసుకుపోతుందంటే అది రాజీవ్ గాంధీ కృషియే అని, ప్రతి ఒక్కరూ ఆయన ఆడుగుజాడల్లోనే నడవాలని ఆయన సూచించారు. అనంతరం రాజీవ్ గాంధీ అమర్‌హై అంటూ నినాదాలు చేసారు. పార్టీ నాయకులు ఖలేక్, తుప్తి నాగరాజు, మాసాని చంద్రశేఖర్‌రెడ్డి, బిట్ల సురేందర్, రెంజర్ల సాయిలు, రఫీ, రవూఫ్, దాసరి గంగాధర్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు పలు గ్రామాల్లో వ్యాక్సినేషన్

నిజాంసాగర్: మండలంలోని తున్కిపల్లి, గాలీపూర్, తున్కిపల్లితండా, ముగ్దుంపూర్, సింగితం, శేర్‌ఖాన్‌పల్లి, నడిమి, కొన, గిర్నితండాల్లో సోమవారం ఎమ్మార్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు వైద్యుడు నాగయ్య తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీర్కూర్ మండలంలో..

బీర్కూర్: మీజిల్స్, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలను సోమవారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలతో పాటు సాయిపబ్లిక్, వెంకటసాయి పాఠశాలల్లో వేస్తారని మెడికల్ ఆఫీసర్ దిలీప్‌కుమార్ తెలిపారు. బొమ్మన్ దేవుపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు బీర్కూర్ తండా, తిమ్మాపూర్, మైలారం, బొప్పాస్‌పల్లి, లింగంపల్లి తండా ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాక్సినేషన్ ఉంటుందన్నారు.

జుక్కల్ మండలంలో..

జుక్కల్: మండలంలోని వజ్రఖండి, మైలార్, డోన్గాం, శక్తినగర్, సోపూర్, ఏడ్గిపెద్ద, చిన్న ఏడ్గి, ఏడ్గి తండా, బిజ్జల్‌వాడి, కత్తల్‌వాడి గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్ చేపడుతున్నట్లు సూపర్‌వైజర్ దుర్గేశ్వరి తెలిపారు. ఆయా గ్రామాల్లోని పిలలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేశామన్నారు.

రేపు కంటి పరీక్షల శిబిరం

బీర్కూర్: మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం ఉచిత కంటిపరీక్షల శిబిరం నిర్వహించనున్నారు. బోధన్ లయన్స్‌క్లబ్ సౌజన్యంతో పరిమిత ఫీజు తీసుకుని పరీక్షిస్తారన్నారు. ఒకవేళ మోతిబిందు ఉన్నట్లు నిర్ధారించబడితే ఉచిత ఆపరేషన్ కోసం బోధన్ లయన్స్ ఆస్పత్రికి తరలిస్తారు.

నేడు వేంకటేశ్వర ఆలయంలో పూజలు

పిట్లం: మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో శ్రావణం ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 5 గంటలకు అర్చనలు, అభిషేకాలు, సుప్రభాత సేవ, మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేసి దర్శించుకునే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మారుతిరెడ్డి తెలిపారు. సాయంత్రం లక్ష్మీవేంకటేశ్వర స్వాములను పల్లకీసేవ, భజన నిర్వహించనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సభ్యులు కోరారు.

భారీ వర్షంతో తడిసిన పెసర పంట


మద్నూర్: రైతులు కష్టించి పండించిన పెసర పంట చేతికందే సమయంలో శనివారం మండలంలో భారీ వర్షం కురువడంతో పంట పూర్తిగా నాని ముద్దయింది. ప్రస్తుతం పంట కోత పనులు మొదలైన సమయంలో వర్షం పడడంతో మరో వారం వరకు పంట కోతలు చేపట్టలేమని రైతులు అంటున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్‌లో ఎండబెట్టిన పెసర వర్షంతో తడిసింది. దీంతో మొలకలు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిపోయిన పంట వ్యాపారులు కొనుగోలు చేయరని ప్రభుత్వమే తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలో పెసర ఆరు వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు.



వర్షానికి మొలకలు వచ్చిన పెసర్లు

నీట మునిగిన పంటలు

బిచ్కుంద: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో పంటలు నీట మునిగాయి. వాగులు, వంకల్లో వరదతో పొంగిపొర్లుతున్నాయి. దీంతో సోయా, పత్తి, మినుము, పెసర, వరి పంటలు దెబ్బతిన్నాయి. రాజుల్లా వాగు నిండా పారుతుండడంతో మిషన్‌కల్లాలి, గుండెకల్లూర్, దేవాడ వాగు పారుతుండడంతో హజ్గుల్, సిర్‌సముందర్, దేవాడల్లో పంటలు నీట మునిగాయి. బిచ్కుందలో ఆదివారం 134 మి.మీ వర్షపాతం నమోదైందని తహసీల్దార్ గోవర్ధన్ తెలిపారు. వర్షంతో కూలిన ఇళ్ల వివరాలు, పంట నష్టం సమాచారం వెంటనే ఇవ్వాలని వీఆర్‌వోలకు ఆదేశించామన్నారు.



దేవాడ వద్ద నీటమునిగిన సోయాపంట

ఘనంగా పొలాల అమావాస్య

బాన్సువాడ టౌన్: మండలంలో ఆదివారం పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బాన్సువాడలో చావిడి వద్ద నుంచి ఎడ్ల ప్రదర్శన ప్రారంభించారు. హనుమాన్ ఆలయం, బేతాళస్వామి ఆలయం చుట్టు ఎడ్లను ప్రదక్షణలు చేయించారు. పొలాల అమావాస్య సందర్భంగా ఉదయం పోలెల నైవేద్యం, కలబందను ఎడ్లకు తినిపించారు. గ్రామ పెద్దలు అర్షపల్లి గడిరెడ్డి, సూర్యకాంత్ రావు, గుడాల నగేష్, సాయిరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని కోనాపూర్, బోర్లం, తిర్మలాపూర్, హన్మజీపేట్, తాడ్కోల్, ఇబ్రంహీంపేట్, దేశాయిపేట్ గ్రామాల్లో పొలాల అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు.

భక్తిశ్రద్ధలతో ఎడ్ల పొలాల అమావాస్య..

బీర్కూర్: మండలంలోని బరంగెడ్గిలో ఆదివారం ఎడ్ల పొలాల అమావాస్యను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఎడ్లను శుభ్రంగా కడిగి వాటి శరీరంపై రంగులు వేశారు. గంటెలు, బాసింగాలతో అలంకరించారు. ప్రత్యేక ఆహారాన్ని తినిపించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ మందిరం చుట్టూ బాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు.



ఆలయం చుట్టూ ఎడ్లను తిప్పుతున్న రైతులు

ఆర్య సమాజ్‌లో పూర్ణాహుతి



బాన్సువాడ టౌన్: శ్రావణ మాసం పురస్కరించుకుని బాన్సువాడ ఆర్య సమాజ్ మందిరంలో ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. శ్రావణి వేద ప్రచార సప్తహం ఆధ్వర్యంలో ఇంటింటా యజ్ఞం నిర్వహించారు. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక యజ్ఞం చేశారు. చివరి రోజున పూర్ణాహుతి, అన్నదానం ఏర్పాటు చేశారు. వేద ప్రచారకులు ఉతురి పద్మ ప్రణవ కుమార్ వేదాల గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ ప్రతినిధులు రాజేందర్ గోజే, కృష్ణ, నార్ల రాజేందర్, కత్తెర శ్రీనివాస్, గంగిశెట్టి నాగభూషణం పాల్గొన్నారు.

కార్మికులకు పనిభారం తగ్గించాలి

బాన్సువాడ టౌన్: పట్టణంలోని డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. టీఎంయూ డిపో కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారని, ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నా ఓటీగా మారుస్తున్నారన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలన్నారు. ధర్నాలో అన్ని యూనియన్‌ల నాయకులు మల్లయ్య, నారాయణ, హుస్సేన్ ఉన్నారు.

కార్మికుల శ్రమ దోపిడీని ఆపాలి..

ఆర్టీసీ డిపోలో కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి సంజీవ్ అన్నారు. 13 గంటల పనికి గంట 50 నిమిషాలు మాత్రమే ఓటీ చెల్లిస్తూ మోసగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని యాజమాన్యం ఉపసంహరించుకోవాలన్నారు.

ఇంటర్వ్యూ

అనురాధ
సీడీపీవో, ఐసీడీఎస్
అంశం : పౌష్టికాహారం



బాన్సువాడ టౌన్:

- అంగన్‌వాడీల్లో చిన్నారులకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారు?
- అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు పౌష్టికాహారం అందిస్తున్నాం. పుట్టినప్పటి నుంచి ఆరేళ్ల పిల్లలకు కేంద్రాల్లో పాలు, ఆకుకూరలు, గుడ్లు అందిస్తున్నాం.
- గర్భిణులు కేంద్రాల్లో భోజనం చేయడం ద్వారా కలిగే లాభాలు?
- కేంద్రంలో కూర్చుని భోజనం చేయడం ద్వారా గర్భిణులు ఆరోగ్యంగా ఉండి శిశువు ఆరోగ్యంగా పుడతారు.
- బాలింతల పరిస్థితి ఏమిటి?
- కేంద్రంలో బాలింతలు భోజనం చేయడం ద్వారా రక్తహీనత తగ్గి బిడ్డకు కావాల్సిన పాలు పడతాయి.
- కేంద్రాల్లో ఎలాంటి రకమైన భోజనం పెడతారు?
- అన్నం, సాంబారు, కూరగాయలు, కోడిగుడ్లు, ఆకు కూరలు, పాలు, పెరుగును అందిస్తున్నాం. ఈ సౌకర్యాన్ని గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలి.





సదాశివనగర్: మండలంలోని యాచారం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మినాయక్, సాజ్యనాయక్ తండాలలో నీటి కుళాయిలు నీరు లేక నిరుపయోగంగా మారాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన వీటిని వినియోగించడం లేదు. వీటిని ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

భారీ వర్షం..

- పొంగిపొర్లుతున్న వాగులు
- తాడ్వాయి మండలంలో 50శాతం నిండిన చెరువులు
- హర్షం వ్యక్తంచేస్తున్న రైతులు



తాడ్వాయి: సంతాయిపేట్ చెక్ డ్యాంపై నుంచి పారుతున్న నీరు



సదాశివనగర్: నిండిన అమర్లబండ చెరువు

ఎల్లారెడ్డి: మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. శనివారం రాత్రి 158.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు ఆదివారం తెలిపారు. భారీగా కురిసిన వర్షంతో మండలంలోని కుంటలు నీటితో నిండి పోయాయి. చెరువులలో భారీగా నీరు రావడంతో చెరువుల నిండుకనే దశకు వచ్చాయి. భారీగా వరద నీరు కళ్యాణి ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. రోడ్డు పైనుంచి వరద నీరు పారడంతో తిమ్మారెడ్డి గ్రామానికి రాక పోకలు స్తంబించాయి.

తాడ్వాయి మండలంలో..

తాడ్వాయి: రెండు రోజులుగా వర్షాలు కురియడంతో వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. తాడ్వాయిలో 86.2 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో భారీ వర్షాలు కురియడంతో రైతులు ఆనందోత్సహంతో ఉన్నారు. మండలంలోని సంతాయి పేట్ గ్రామ శివారులో గల భీమేశ్వరాలయం వద్ద ఉన్న భీమేశ్వరా వాగు పొంగి పొర్లుతుంది. ఎర్రపహాడ్, గుండారం వాగులు కూడా వర్షం నీటితో పారుతున్నాయి. చెరువులలోకి కూడా 50 శాతం నీరు వచ్చి చేరింది. కురిసిన వర్షంతో రైతులకు కొంత ఊరట కలిగింది. ఖరీఫ్‌లో వేసిన పంటలు ఏపుగా పెరిగి చేతికి వస్తాయని రైతులు ఆశతో ఉన్నారు. మొక్కజొన్న, వరి, పెసర, మినుము, సోయ తదితర పంటలు సాగవుతున్నాయి. నాట్లు వేయని వారు కొన్ని గ్రామాలలో వరినాట్లను కూడా వేస్తున్నారు.

సదాశివనగర్ మండలంలో

సదాశివనగర్: మండలంలో ఆదివారం ఉదయం వరకు మండల వర్షపాతం 92.4 మిమీ నమోదైనట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. వర్షకాలం ప్రారంభం అయినప్పటి నుంచి భారీగా కురిసిన మొదటి వర్షం అని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అమర్లబండ గ్రామ శివారులోకి భారీగా నీరు వచ్చింది. దీంతో చెరువు నీటితో కళకళలాడుతోంది. చెరువు నుంచి అలుగు పారుతోంది. గ్రామస్తులు చెరువు వద్దకు వచ్చి తిలకించారు. చెరువులోకి భారీగా నీరు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లింగంపేట మండలంలో..

లింగంపేట: మండలంలో లింగంపేట పెద్దవాగు ఉధృతి పెరిగింది. లింగంపల్లి వద్ద పాములవాగు పొంగి ప్రవహిస్తోంది. మెంగారం, పొల్కంపేట, శెట్పల్లి, అయిలాపూర్ తదితర గ్రామాల ఊర చెరువు నిండుకుండలను తలపిస్తున్నాయి. సీజన్‌లో పంటలకు భరోసా వచ్చినట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో శనివారం రాత్రి నుంచి కురిసిన వర్షం 9.4 సెంటీమీటర్లుగా నమోదైనట్లు ఆర్ఐ గణేష్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో చెరువు నిండి అలుగులపై నుంచి నీరు ప్రవహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆయన తెలిపారు. పలు చెరువుల తూములు వదిలేసామన్నారు.

న్యూస్ బాక్స్

అందుబాటులో ఎరువులు

తాడ్వాయి: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయాలలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ సంజీవ రెడ్డి, కార్యదర్శులు సురెందర్‌రెడ్డి తెలిపారు. యూరియా, 20-20 రకం ఎరువులు, పోటాష్ తదితర ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు తమ పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో వస్తే ఎరువులను విక్రయిసామన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు



సదాశివనగర్: మండలంలోని యాచారం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మినాయక్ తండాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మాజీ సర్పంచ్ గోప్యనాయక్‌కు చెందిన ఇల్లు కూలి పోయింది. రూ.మూడు లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

ఉచిత వైద్యశిబిరం



తాడ్వాయి:డ్రియాల్ గ్రామంలో ఆదివారం లిమిటెడ్ లెస్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు రోగులకు మందులు, మాత్రలను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ సుధాకర్‌రావు, అంబేద్కర్ సంఘం అద్యక్షుడు గడ్డం బాబు, వైద్యులు అన్వేష్, అనుదీప్, పద్మ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు

ఎల్లారెడ్డిరూరల్:



ఎల్లారెడ్డిరూరల్: పరీక్షలు రాస్తున్న మహిళలు

మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలలో సాక్షర భారత్ వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించినట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.మండలంలోని 7 గ్రామ పంచాయతి కార్యాలయాలలోని రేపల్లెవాడ, మత్తమాల, మీసాన్‌పల్లి, గండిమాసానిపేట్, లక్ష్మాపూర్, సోమార్‌పేట్, తిమ్మారెడ్డిలలో పరీక్షలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 150 మంది వయోజనులకు 139 మంది పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలోని 5 గ్రామ పంచాయతీల్లో సాక్షర భారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించినట్లు మండల కో-ఆర్డినేటర్ యాదగిరి తెలిపారు. నిర్దేశించిన 100 మంది టార్గెట్‌కు 77 మంది మహిళలు, 9 మంది పురుషులు హాజరైనట్లు తెలిపారు. 14 మంది గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో వీసీవోలు రవి, కిరణ్, వినోద్, సాయిలు, సరోజ, పెంటయ్య, వినోద్, సంజీవులు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వేసిన కొద్ది రోజులకే గుంతలు



సదాశివనగర్: ధర్మారావ్‌పేట్ గ్రామం నుంచి అమర్లబండ వరకు ఇటీవల వేసిన బీటీ రోడ్డుకు ఇప్పుడే కాలం చెల్లింది. గుంతల మయంగా మారింది. రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. బిల్లు నిలిపి వేయాలి.

- సంతోష్‌రెడ్డి, ధర్మారావ్‌పేట్

దోమల మందు పిచికారీ చేయాలి



దోమల బెడద ఎక్కువైంది. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి దోమల మందు చల్లలేదు. పంచాయతీ పాలకవర్గం స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

- చెలిమెల యాదగిరి, సదాశివనగర్

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: లై
11.00, 2.00, 6.00, 9.00

ఆశ్రమంలో భజన

తాడ్వాయి : మండల కేంద్రంలోని శ్రీశబరిమాత ఆశ్రమంలో శనివారం రాత్రి భజన నిర్వహించారు. శ్రావణ శనివారం కావడంతో మహారాష్ట్ర, కర్నాటక, హైద్రాబాద్, అదిలాబాద్, కరీం నగర్, మెదక్ తదితర జిల్లా నుంచి భక్తులు పాల్గొన్నారు. శబరిమాత దివ్య సమాధి, ప్రతిమకు పూజలు చేశారు. అన్నదానం చేశారు.

ముగిసిన భజన

లింగంపేట: మండల కేంద్రంలోని ప్రభు స్వామి ఆలయంలో 41 రోజుల పాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా 15 సంవత్సరాలుగా చేపడుతున్న భజన కార్యక్రమాలు ఆదివారం ముగిశాయి. భజన కళాకారులు నగర సంకీర్తన చేసి మండల కేంద్రంలోని అన్ని ఆలయాల్లో టెంకాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కాటిపల్లి విశ్వనాథం, ప్రభులింగం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.





అభయారణ్యంలో ఏర్పాటు చేసిన వన్యప్రాణుల బొమ్మలు



అలరిస్తున్న బొమ్మలు

నాగిరెడ్డిపేట : కామారెడ్డి-మెదక్ జిల్లాల సరిహద్దులో గల పోచారం అభయారణ్యాన్ని ఆనుకొని ఉన్న ప్రధాన రహదారి పక్కన ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన వన్యప్రాణుల బోర్డులు ప్రయాణీకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అభయారణ్యం వెంట ఉన్న ప్రధాన రహదారికి ఒకవైపు ఫారెస్ట్ అధికారులు చిరుతపులి, ఎలుగుబంటి, కృష్ణజింక వంటి వన్యప్రాణుల బొమ్మల కటౌట్‌లను ఏర్పాటు చేశారు. రహదారిపై ప్రయాణించేవారిని వన్యప్రాణుల బోర్డులు ఆకర్శిస్తున్నాయి.

Zone Guide

నేడు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసే గ్రామాలు ఇవే

నాగిరెడ్డిపేట: మండలంలోని 8 గ్రామాల్లో సోమవారం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ ఇవ్వనున్నారు. గోపాల్‌పేట, నాగిరెడ్డిపేట, మాల్తుమ్మెద, వాడి గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలతోపాటు వదల్‌పర్తి, గోలిలింగాల, చీనూర్, పోచారం గ్రామాల్లో చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను వేయనున్నారు.

ఎల్లారెడ్డిరూరల్: అన్నాసాగర్, తిమ్మారెడ్డి, రత్నాపూర్, సోమార్‌పేట, మౌాాన్‌ఖేడ్, ఆజామాబాద్, వెంకటాపూర్ గ్రామాలలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్లను వేయనున్నట్లు డాక్టర్ దివ్య తెలిపారు.

సదాశివనగర్ మండలంలో..

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు పద్మాజివాడి గ్రామంలో టీకాలు వేయనున్నట్లు వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. సదాశివనగర్‌లో ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల, గాంధీ చౌక్ వద్ద గల అంగన్‌వాడీ కేంద్రంలో టీకా వేస్తారన్నారు. పద్మాజివాడి గ్రామ శివారులో గల స్ప్రింగ్‌ఫీల్డ్స్ పాఠశాలలో, బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో, ఉన్నత పాఠశాలలో టీకాలు వేయనున్నట్లు ఆయన సూచించారు.

తాడ్వాయి: మండలంలోని నాలుగు గ్రామాలలో సోమవారం మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ టీకా వేయనున్నటలు మండల వైద్యాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. చందాపూర్, సంగోజివాడి, కాలోజివాడి, బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లందరికీ రూబెల్లా వాక్సిన్ వేస్తామని తెలిపారు.

నేడు ప్రజావాణి

తాడ్వాయి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బాసిత్ అన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా ఫిర్యాదులు చేసుకోవచ్చని సూచించారు.

సమస్యల నిలయం

- మూత పడ్డ మరుగుదొడ్లు
- ప్రయాణ ప్రాంగణాన్ని పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



అధ్వానంగా ఉన్న బస్టాండ్ ఆవరణ

మూతపడ్డ మరుగుదొడ్లు

గాంధారి: గుంతలు పడి మురికినీటితో ప్రయాణ ప్రాంగణ ఆవరణ నిండిపోయి దుర్వాసన వస్తోంది. ప్రయాణ ప్రాంగణ ఆవరణలో మురికినీటితో నిండిపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. జిల్లా కేంద్రం కామారెడ్డి, డివిజన్ కేంద్రం బాన్సువాడ ప్రధాన రహదారి మధ్యలో గాంధారి ప్రయాణం ప్రాంగణంపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. బాన్సువాడ, బిక్కుంద, జుక్కలు, మద్నూర్ మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే ఇదే ప్రదాన రహదారి. ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణికులు ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారు. బాన్సువాడ, కామారెడ్డి ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు నడుపుతుంటారు. ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణికులు వెళ్తుంటారు. కామారెడ్డి, బాన్సువాడ పట్టణాల మధ్య ఇదే పెద్ద బస్టాండు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు బస్టాండ్‌లో అందుబాటులో లేవు. మరుగుదొడ్లు బాగు చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాంగణం ఆవరణ మురికి నీటితో నిండిపోయి ఉంది. రాత్రివేళలో కరెంటు కూడా లేదు. అధికారులు చర్యలు తీసుకుని కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నారు



బస్టాండ్‌లో మరుగుదొడ్లు మరమ్మతులు చేయించాలి. మరుగుదొడ్లు పాడై మూతపడి ఏళ్ల గడుస్తున్నా మరమ్మతులు చేస్తలేరు. దూర ప్రయాణాలు చేసే మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలే.

- మాధవరావు, మాదవపల్లి

మరమ్మతు చేయాలి



ఆర్టీసీ అధికారులు బాస్టాండ్ జాగలో దుకాణాలు పెట్టించి ప్రతి నెలా వేల్లో రూపాయలు కిరాయి వసూలు చేసుకుంటరు. ఇంత పెద్ద బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేవు. మూత పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేస్తలేరు. అధికారులు మరమ్మతు చేయాలి, లేదా కొత్తగా నిర్మించాలి.

- ఖదీర్, గాంధారి

ఇంటర్వ్యూ

ప్రభాకర్, ఏఈవో
సదాశివనగర్

అంశం : పంటల సస్యరక్షణ



సదాశివనగర్ :

- పత్తి పంటకు ప్రధానంగా ఆశించే రోగాలేమిటి?
- సీజన్‌లో పత్తి పంటకు ప్రధానంగా పేనుబంక, పచ్చదోమ, ముడుత పురుగు, గులాబీ రంగు పురుగు, శనగపచ్చ పురుగు, మచ్చల పురుగు, లద్దె పురుగు, ఆకు ముట్టు పురుగులు వ్యాప్తి చెందుతాయి.
- నివారణకు రైతులు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?
- బొట్టు పెట్టే పద్ధతి పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. ఎక్కువ మోతాదులో మోనోక్రోటోపాస్‌ను నీటిలో కలిపి మొక్క కాండం వద్ద బ్రష్‌తో వేయాలి.
- వరి నాట్లు వేసే ముందు తీసుకోవల్సిన జాగ్రత్తలేవి?
- కాలం ముగుస్తున్నప్పటికీ నాట్లు వేసే రైతులు నాటేసేటప్పుడు 4, 5 మొక్కలు ఉండేలా దగ్గరగా నాలుకోవాలి.
- ముదురు నారును నాటేసే సమయంలో పాటించాల్సిన పద్ధతులేమిటి?
- ముదురు నారు నాటడం వల్ల వరికి చీడపీడల బాధ ఉంటుంది. ఈ వరిని నాటే రెండు రోజుల ముందు 4ఎస్, 10జీ గులికలు నారు మడులలో చల్లి రెండు రోజుల తర్వాత వరినారును నాటు కోవాలి. వేసే ముందు వరి కొనల మధ్యకు తుంచివేస్తే చీడపీడల నివారణ తగ్గుతుంది.
- కలుపుమొక్కల నివారణకు తీసుకోవల్సిన చర్యలేమిటి?
- వరి నాటు వేసిన తర్వాత నీరు తక్కువ అయితే కలుపు మొక్కలు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. నివారణకు బూటాక్లోర్ ఒక లీటర్ ద్రావణాన్ని ఇసుకలో కలిపి నాటు వేసిన తర్వాత చల్లాలి.


నిజాంసాగర్ : నల్లవాగు మత్తడి అలుగుపై నుంచి పారుతున్న వరదనీరు

గలగలలు

- రెండు రోజులుగా కుండపోతగా వర్షం
- జలకళ సంతరించుకున్న నీటి వనరులు
- పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు
- చెరువులు, కుంటల్లోకి చేరుతున్న నీరు
- నీట మునిగిన పంటలు

నిజాంసాగర్ (జుక్కల్) : గడిచిన రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జిల్లావ్యాప్తంగా ప్రధాన జలాశయాలతో పాటు చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు నిండడంతో అలుగులపై నీరు ఉధృతంగా పారుతోంది. సింగీతం రిజర్వాయర్, కళ్యాణి, పోచారం ప్రాజెక్టులతో పాటు నల్లవాగు మత్తడి, చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు జోరువాన కురవడంతో ఎక్కడ చూసినా జలసవ్వడి కనిపించింది. సాగునీటి వనరులు కళకళలాడుతుండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పొంగిన నల్లవాగు మత్తడి

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కురిసిన వర్షాలకు జిల్లాలోని నల్లవాగు మత్తడిలోకి వరద నీరు భారీగా వచ్చింది. దీంతో మత్తడి అలుగుపై నుంచి 8 వేల క్యూసెక్కుల మేర నీరు పొంగి ప్రవహిస్తుంది. మత్తడికి వరద ఉధృతి పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

‘సింగితం’కు పోటెత్తిన వరద

ఎగువ ప్రాంతాల్లో జోరుగా కురిసిన భారీ వర్షాలకు సింగితం రిజర్వాయర్‌లోకి వరదనీరు పోటెత్తింది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 416.5 మీటర్లకు గాను 418 మీటర్ల మేర నీరు చేరడంతో అలుగుపై నుంచి వరదనీరు ప్రవహిస్తోంది. రిజర్వాయర్ మూడు వరదగేట్లను ఎత్తి 560 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువకు మళ్లిస్తున్నారు. రిజర్వాయర్ గేట్లకు, గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన నీటిపారుదల శాఖ అధికారులు నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం రిజర్వాయర్ అలుగుపై నుంచి 1,000 క్యూసెక్కుల నీరు మంజీరలోకి వెళ్తోంది.

కళ్యాణి ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తివేత

ఎల్లారెడ్డి : శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కళ్యాణి ప్రాజెక్టు నిండింది. ప్రాజెక్టులోకి వరద ఉధృతి పెరగడంతో వేకువజామున 3గంటల ప్రాంతంలో నీటిని వదిలేందుకు 3గేట్లు ఎత్తారు. ఎగువ ప్రాంతాల నుంచి 20 వేల క్యూస్కెక్కుల నీరు రావడంతో ప్రాజెక్టు వరదగేట్లు ఎత్తివేసి దిగువన ఉన్న మంజీరలోకి నీటిని మళ్లించారు. ఆదివారం మధ్యాహ్నానికి వరద ఉధృతి తగ్గడంతో ప్రాజెక్టు ఒక గేటు ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మంజీరాలోకి వదులుతున్నారు. మిగితా 500 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి మళ్లిస్తున్నారు. కాగా గేట్లు ఎత్తే సమయంలో మొరాయించడంతో సిబ్బంది ఆందోళన చెందారు. దాదాపు మూడు గంటల తర్వాత గేట్లు తెరుచుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆయిలింగ్, గ్రీసింగ్ లేకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని, మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరారు.

ఎస్సారెస్పీలోకి స్వల్ప ఇన్‌ఫ్లో

బాల్కొండ : స్థానిక ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్ప ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. 10 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఒక్క రోజు వ్యవధిలో 1.10 అడుగుల నీటి మట్టం పెరిగినట్లు అధికారులు తెలిపారు. కాకతీయ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091(90 టీఎంసీలు) అడుగులు కాగా, ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టులో 1055.50(9.65 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో గోదావరిపై మహారాష్ట్ర సర్కార్ నిర్మించిన అముదురా బ్యారేజీ నుంచి 30 వేల క్యూసెక్కుల నీటిని వదిలినట్లు సమాచారం. కానీ, ఎస్సారెస్పీలోకి అంతగా వరద రావడం లేదు. ఆ నీరు బాబ్లీ ప్రాజెక్టును దాటుకొని రావాలి. గతేడాది ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు అధికంగా అముదురా బ్యారేజీ నుంచే వరద వచ్చింది. ఎగువన ఉన్న విష్ణుపురి, గైక్వాడ్ ప్రాజెక్టులు ఖాళీగానే ఉండడం, ఎగువ ప్రాంతంలో వర్షాలు అంతగా లేకపోవడంతో ఎస్సారెస్పీలో ఇప్పట్లో భారీ వరదలు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు.

పెరిగిన కౌలాస్‌నాలా నీటిమట్టం

జుక్కల్ : కౌలాస్‌నాలా ప్రాజెక్ట్‌లో నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ప్రాజెక్ట్ నీటిమట్టం 454 మీటర్లు ఉండగా శనివారం రాత్రి కురిసిన వర్షానికి 458 మీటర్లకు చేరింది. ప్రాజెక్ట్‌లో 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు ప్రాజెక్టు జేఈ తెలిపారు. ప్రాజెక్ట్‌లో మరో 3 మీటర్ల నీరు వచ్చి చేరితే గేట్లు తెరుస్తామని పేర్కొన్నారు.

పోచారంలో..

నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టులో శనివారం రాత్రికి ప్రాజెక్టులో 7అడుగులతో ఉన్న నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 14 అడుగులకు చేరింది. లింగంపేట పెద్దవాగు ద్వారా 4,660 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి పరిశీలించారు.


‘సాగర్’లోకి 1,899 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం సాయంత్రం 1.899 క్యూసెక్కుల నీరు వచ్చి చేరినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరు వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1382 అడుగుల నీరు నిల్వ ఉంది.


బోధన్ : నాగన్‌పల్లి శివారులోని చెరుకు తోటలో నిలిచిన వర్షం నీరు


బోధన్ : నాగన్‌పల్లి శివారులో వర్షం నీటిలో మునిగిన వరి పంట


బాన్సువాడ టౌన్ : మునిగిన వరి పంట


కౌలాస్ నాలా ప్రాజెక్ట్ నీటి మట్టం


ఎల్లారెడ్డి : తిమ్మారెడ్డి వద్ద రోడ్డు పై నుంచి పారుతున్న వరద నీరు



పోచారం ప్రాజెక్ట్‌లో..


ఎస్సారెస్పీలో..


వర్ని : జలాల్‌పూర్‌లో వరద ధాటికి కొట్టుకుపోయిన రోడ్డు


రెంజల్ : త్రివేణి సంగమం వద్ద వరద నీరు


బోధన్ : బోధన్ శివారులో నిండిన చెక్కి చెరువు


మద్నూర్ : ఎద్ద ఎక్లార గేటు వద్ద పొంగి పొర్లుతున్న వాగు


బాన్సువాడ టౌన్ : బోర్లం చెరువు నిండి అలుగుపై పారుతున్న నీరు


బాన్సువాడ టౌన్ : హన్మాజీపేట్ చెరువు అలుగుపై నుంచి పొర్లుతున్న నీరు